
www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం




akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 162 | ఆదివారం 4, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



## భాజాపా అగ్రనేత అద్వానీకి భారతరత్న

- స్వయంగా ఫోన్ చేసి తెలిపిన ప్రధాని మోడీ
- అద్వానీ దేశసేవలను స్మరించిన ప్రధాని
- దేశ రాజకీయాల్లో అరుదైన ముద్ర వేసిన నేత
- అయోధ్య రథయాత్రతో రాజకీయాలను మలుపు తిప్పిన సారథి

రాజకీయ కురువృద్ధుడు, భాజపా అగ్రనేత ఎల్.కె. అడ్వాణీకి అరుదైన గౌరవం దక్కింది. కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న తో సత్కరించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోదీ శనివారం 'ఎక్స్ (ట్విటర్)' వేదికగా వెల్లడించారు. వాజ్‌పేయి తరవాత భారతరత్న అందుకున్న నేతగా అద్వానీ గౌరవం దక్కించుకున్నారు. దేశాభివృద్ధిలో అడ్వాణీ పాత్ర కీలకమని కొనియాడారు.'

వార్త 2లో

## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

సిఎం రేవంత్ అధ్యక్షతన సమావేశం
అసెంబ్లీ సమావేశాలు, హామీలపై చర్చించే ఛాన్స్



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ కేబినేట్ భేటీ ఆదివారం సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరునుంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పలు పనులతో పాటు, వచ్చే అసెంబ్లీ సమావేశాలపై భేటీలో చర్చించనున్నారు. అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. అలాగే వివిధ శాఖల్లో గత ప్రభుత్వంపు అవినీతిపైనా చర్చించేందుకు అవసరమైన సమాచారాన్ని సేకరించి పెట్టనున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి తొలి బడ్జెట్ సమావేశాలు నిర్వహణకు సిద్ధమవుతున్నారు. ఈ నెల ఎనిమిదో తేదీ నుంచి బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్టు చెబుతున్నారు. అంతకుముందు ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. ఈ మంత్రి వర్గ సమావేశంలో ఎన్నికల్లో ఇచ్చిన పలు కీలక హామీలపై చర్చించడంతోపాటు అమలుకు నిర్ణయం తీసుకునే అవకాశముంది. వీటిలో రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేసే అంశాలపై మంత్రివర్గంలో చర్చించనున్నారు. ఈ రెండు పథకాలతోపాటు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుక దోహదం చేసినవిగా భావిస్తున్న మరో రెండు, మూడు పథకాలపై మంత్రి వర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే చాన్స్ ఉంది. కేబినెట్ భేటీలో చర్చించాల్సిన అంశాలపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. ఈ నెల ఎనిమిదో తేదీ నుంచి ఈ సమావేశాలు ఉండనున్నాయి. తొలి ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం ఉంటుంది. తొమ్మిదో తేదీన గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ జరగనుంది. పదో తేదీన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. 12 నుంచి ఐదు రోజులపాటు సమావేశాలు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటైన తరువాత తొలిసారి బడ్జెట్ సమా వేశాలను నిర్వహించనున్నారు. ఈ సమావేశాల్లో ప్రధాన పార్టీల నాయకులు వ్యవహారశైలి, వాడి, వేడి చర్చ జరిగే అవకాశముందని అంతా భావిస్తున్నారు. అసెంబ్లీకి ఎన్నికైన తరువాత గురువారం ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. నెల రోజులు కిందట నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన పాల్గొనలేదు. సర్జరీ తరువాత కేసీఆర్ కోలుకోవడంతో పాటు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం కూడా చేసిన నేపథ్యంలో.. ఆయన బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనే అవకాశముందని చెబుతున్నారు.



## కాంగ్రెస్ ఆయా.. కరెంట్ గయా...

- గత పదేళ్లలో కరెంట్ పోయిన దాఖలా లేదు
- గ్రామీణ ఓటర్లు మోసపోయి కాంగ్రెస్‌కు ఓటేశారు
- హైద్రాబాద్ ప్రజలు అభివృద్ధి చూసి ఆదరించారు

కూకట్‌పల్లి సమీక్షలో కేటిఆర్

హైదరాబాద్ నగరంలో జరిగిన అభివృద్ధి చూసి గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అయితే మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మారని కేటీఆర్ ఆరోపించారు.

వార్త



## బిఆర్ఎస్‌కు వరుస షాక్‌లు

పార్టీకి గుడ్‌బై చెప్పిన మాజీ డిప్యూటి సిఎం రాజయ్య
పార్టీలో అవమానాలు భరించలేకే వీడుతున్నట్లు వెల్లడి
త్వరలోనే కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం

వార్త 2లో




## ప్రభుత్వ సలహాదారుగా షబ్బీర్ బాధ్యతలు

వార్త 2లో

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

వివరాలు 2లో..



- గ్రూప్-1 నోటిఫికేషన్‌పై పెదవి విప్పని సిఎం రేవంత్
- మేనిఫెస్టో హామీ ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలి
- కరీంనగర్ ఎంపి బండి సంజయ్ డిమాండ్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసమే మోసపూరిత హామీలు ఇచ్చిందని, మేనిఫెస్టోను పట్టించుకోవడం లేదని బీజేపీ ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల మేనిఫెస్టో భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటిదని రేవంత్ రెడ్డి అన్నారని.. ప్రతి హామీని అమలు చేస్తామని వందల సార్లు చెప్పి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారని చెప్పారు.



## గ్యాస్ పథకం ప్రారంభానికి ప్రియాంకను ఎలా ఆహ్వానిస్తారు

ఇంద్రవెల్లి సభతో ఎంత ఖర్చు పెట్టారో చెప్పాల్సిందే
ఛార్టెడ్ ఫ్లైట్లలతో తిరుగుతూ ప్రజాధనం వృదా చేస్తున్న సిఎం
పూలే విగ్రహం కోసం 12న ఇందిరాపార్క్ వద్ద ధర్నా
మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత వెల్లడి

వార్త 2లో

## బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై స్పందించరా: కెటిఆర్

వార్త 2లో



## తెలంగాణ రాకుంటే రేవంత్ ఎక్కడ?

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెనకడుగు వేస్తే తెలంగాణ వచ్చేదా అని బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే టీ హరీశ్ రావు అన్నారు. తెలంగాణ రాకపోతే రేవంత్ సీఎం అయ్యేవాడా అని ప్రశ్నించారు. శనివారం ఆయన భద్రాచలం పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. దేశంలోనే అత్యంత సంస్కారహీనమైన సీఎం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు.

వార్త 2లో

తెలంగాణ కోసం కెసిఆర్ చేసిన త్యాగాలు మరిచారా
దేశంలో అత్యంత సంస్కారహీనమైన నేత రేవంత్
భద్రాచలం బిఆర్ఎస్ సమీక్షలో హరీష్ రావు విమర్శలు

# భాజాపా అగ్రనేత అద్వానీకి భారతరత్న

స్వయంగా ఫోన్ చేసి తెలిపిన ప్రధాని మోదీ

అద్వానీ దేశసేవలను స్మరించిన ప్రధాని

దేశ రాజకీయాల్లో అరుదైన ముద్ర వేసిన నేత

అయోధ్య రథయాత్రతో రాజకీయాలను మలుపుతిప్పిన సారథి

న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :

రాజకీయ కురువృద్ధుడు, భాజపా అగ్రనేత ఎల్.కె. అద్వాణీకి అరుదైన గౌరవం దక్కింది. కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న తో సత్కరించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోదీ శనివారం 'ఎక్స్ (ట్విటర్)' వేదికగా వెల్లడించారు. వాజ్‌పేయి తరవాత భారతరత్న అందుకున్న నేతగా అద్వానీ గౌరవం దక్కించుకున్నారు. దేశాభివృద్ధిలో అద్వాణీ పాత్ర కీలకమని కొనియాడారు. 'అద్వాణీజీని భారతరత్న పురస్కారంతో గౌరవించనున్నాం. ఆయనతో ఫోన్‌లో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపానని అన్నారు. ఈ తరానికి చెందిన గొప్ప రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. క్షేత్రస్థాయి నుంచి జీవితాన్న ప్రారంభించి.. ఉప ప్రధానిగా దేశానికి సేవ చేశారు. పార్లమెంటర్‌లో ఆయన అనుభవం మనకు ఎన్నటికీ ఆదర్శప్రాయం. అద్వాణీజీ సుదీర్ఘ రాజకీయ జీవితం నుంచి మనం ఎన్నో నేర్చుకోవచ్చు. జాతి ఐక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని పెంపొందించే దిశగా అసమాన కృషి చేశారు. ఆయనకు ఈ పురస్కారం దక్కడం సంతోషంగా ఉంది. ఆయనతో కలిసి మాట్లాడే అవకాశం రావడం, ఆయన నుంచి నేర్చుకోవడం నా అదృష్టంగా భావిస్తా' అని ప్రధాని రాసుకొచ్చారు. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. బీజేపీ కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీకి దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' ప్రదానం చేయనున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేయడం చాలా సంతోషంగా ఉందని ఎక్స్ వేదికగా ఆయన తెలిపారు. ' భారతరత్న గౌరవం అందుకోబోతున్న ఎల్‌కే అద్వానీతో నేను మాట్లాడి అభినందనలు తెలిపాను. మన కాలంలో అత్యంత గౌరవనీయులైన రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనది. అద్వానీ జీవితంలో క్షేత్రస్థాయిలో పని చేయడం మొదలుపెట్టి ఉప ప్రధానమంత్రిగా దేశానికి సేవ చేసే అత్యున్నత స్థాయికి ఎదిగారు. మన హోంమంత్రిగా కూడా సేవలు అందించారు. పార్లమెంట్‌లో ఆయన అడుగులు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయ మైనవి, గొప్ప



దూరదృష్టితో నిండి ఉన్నాయి' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఎల్‌కే అద్వానీకి భారతరత్న అవార్డును ప్రదానం చేయడం తనకు చాలా భావోద్వేగభరితమైన క్షణమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఎల్‌కే అద్వానీతో ఉన్న రెండు ఫొటోలను ప్రధాని షేర్ చేశారు. అద్వానీ దశాబ్దాల పాటు ప్రజా జీవితంలో పారదర్శకత, సమగ్రతతో సేవలు అందించారని కొనియాడారు. తిరుగులేని నిబద్ధత, రాజకీయ నైతికతలతో ఆదర్శప్రాయమైన ప్రమాణాలను నెలకొల్పారని ప్రధాని మోదీ ప్రశంసించారు. జాతీయ ఐక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనం కోసం ఆయన అసమానమైన కృషి చేశారని ప్రశంసల జల్లు కురిపించారు. ఆయనతో మాట్లాడి, ఆయ నుంచి పాఠాలు నేర్చుకోవడానికి తనకు లెక్కలేనన్ని అవకాశాలు లభించడం ఎల్లప్పుడు గొప్ప అదృష్టంగా భావిస్తానని మోదీ చెప్పారు. అద్వానీకి ముందు ఇటీవలే కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ప్రకటించారు. బిజెపి అగ్రనేత వాజ్‌పేయ్‌కి కూడా భారతరత్న ప్రకటించారు. ఇకపోతే ఎల్‌కే అద్వానీ బీజేపీకి అత్యధికకాలం అధ్యక్షుడిగా పనిచేసిన ఘనత వహించారు. 1980లో పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి అత్యధిక కాలం అధ్యక్షుడిగా కొనసాగారు. ఇక అటల్ బిహారీ వాజ్‌పేయి సారథ్యంలోని సంకీర్ణ ప్రభుత్వం తొలిసారి అధికారంలోకి వచ్చిన 90వ దశకంలో బీజేపీ ఎదుగుదల కోసం ఎల్‌కే అద్వానీ విశేష కృషి చేశారు. 2002-04 వరకు అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని మంత్రివర్గంలో ఉప ప్రధానిగా దేశానికి సేవలు అందించారు. అద్వాణీ పూర్తి పేరు లాల్ కృష్ణ అద్వాణీ. 1927 నవంబరు 8న అవిభక్త భారత్‌లోని కరాచీ లో జన్మించారు. అక్కడే సెయింట్ పాట్రిక్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. పాక్‌లోని హైదరాబాద్‌లో గల డీజీ నేషనల్ కాలేజీలో న్యాయవిద్యను పూర్తి చేశారు. 1941లో తన పద్నాలుగేళ్ల వయసులో ఆయన ఆరెస్సెస్‌లో చేరారు. 1947లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరాచీ విభాగం కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. దేశ విభజన తర్వాత భారత్‌కు వలస వచ్చిన అద్వాణీ.. రాజస్థాన్‌లో సంఘ్ ప్రచారక్‌గా పనిచేశారు. 1957లో దిల్లీకి వెళ్లి జనసంఘ్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 1966లో దిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ మధ్యంతర ఎన్నికల్లో విజయం సాధించారు. 1967లో దిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ అధ్యక్షుడిగా గెలిచారు. 1970-72లో భారతీయ జనసంఘ్ దిల్లీ విభాగం అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఆర్గనైజర్ అనే పత్రికలో నేషనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా పనిచేశారు. 1970లో దిల్లీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా తొలిసారి ఎన్నికయ్యారు. 1976లో గుజరాత్ నుంచి రెండోసారి రాజ్యసభకు వెళ్లారు. 1977-80లో జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. ఆ పార్టీ ప్రభుత్వంలో 1977-79 వరకు సమాచార, ప్రసార శాఖ మంత్రిగా పనిచేశారు. 1980లో జనతా పార్టీ ఓటమి పాలవడంతో రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారు. 1980లో అద్వాణీ సహా కొంతమంది జన సంఘ్‌ను వీడారు. ఆ తర్వాత వాజ్‌పేయితో కలిసి 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీని స్థాపించారు. 1982లో మధ్యప్రదేశ్ నుంచి మూడోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1996లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాజపా అతిపెద్ద పార్టీగా అవతరించింది. వాజ్‌పేయి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. కానీ, ఆ ప్రభుత్వం 13 రోజులకే కూలిపోయింది. ఆ తర్వాత 1998లో మిత్రపక్షాలతో కలిసి భాజపా మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 1999లో జరిగిన ఎన్నికల్లో గాంధీనగర్ లోక్‌సభ స్థానం నుంచి అద్వాణీ గెలిచారు. 2004 ఎన్నికల్లో భాజపా ఓటమిపాలవ్వడంతో అద్వాణీ ప్రతిపక్ష నాయకుడిగా నియమితులయ్యారు. లోక్‌సభలో సుదీర్ఘకాలం పాటు ప్రతిపక్ష నేతగా పనిచేశారు. 2009 ఎన్నికల్లో భాజపా ప్రధాని అభ్యర్థిగా పోటీచేశారు. కానీ, ఆ ఎన్నికల్లో కాషాయ దళం ఓడిపోయింది. 2014లో మరోసారి గాంధీ నగర్ నుంచి గెలుపొందిన అద్వాణీ.. 2019 నుంచి క్రియాశీల రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నారు. అద్వానీకి భారతరత్న ప్రకటనతో బిజెపి శ్రేణుల్లో ఆనందోత్సాహం వెల్లివిరిసాయి.

# బిఆర్ఎస్‌కు వరుస షాక్‌లు

పార్టీకి గుడ్‌బై చెప్పిన మాజీ డిప్యూటి సిఎం రాజయ్య

పార్టీలో అవమానాఆలు భరించలేకే వీడుతున్నట్లు వెల్లడి

త్వరలోనే కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం

జనగామ,అక్షిత ప్రతినిధి :

బిఆర్ఎస్‌కు మరో షాక్ తగిలింది. స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య భారాసను వీడుతున్నట్లు ప్రకటించారు. బిఆర్ఎస్‌కు మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య రాజీనామా చేశారు. కొంతకాలంగా పార్టీలో అవమానాలను భరిస్తున్నానని, ఇక తట్టుకోలేక బటయకు రావాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్‌లో చేరతారనే ప్రచారం జరుగుతోంది. లోక్‌సభ ఎన్నికల వేళ ఇది చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తాను పార్టీలో అసంతృప్తిగా ఉన్న మాట వాస్తవమేనని చెప్పారు. ప్రస్తుతానికి ఏ పార్టీలో చేరట్లేదని స్పష్టం చేశారు.'భారాసలో మానసిక క్షోభకు గురయ్యా. పార్టీలో నాకు సరైన గుర్తింపు లభించడం లేదు. పార్టీ అధినాయకత్వాన్ని కలిసే అవకాశమే దక్కడం లేదు. కార్యకర్తల నుంచి ఒత్తిడి ఉంది. వారితో చర్చించి భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటా. పార్టీ విధివిధానాలు నచ్చట్లేదు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తామనడం సరికాదు. నేను 15 ఏళ్లు కాంగ్రెస్‌లోనే ఉన్నాను. కాంగ్రెస్‌లో ఉండి తెలంగాణ కోసం పోరాడా. పరిచయాలు ఉన్నంత మాత్రాన పార్టీ మారతాననడం సమంజసం కాదు' అని ఆయన అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 'ఇంతకాలం బీఆర్ఎస్ పార్టీకి వీరవిధేయుడిగా ఉన్నాను. నాకు చేసిన అవమానం మానసిక వేదనను, భరించలేని బాధను కలిగించింది. ప్రస్తుత పార్టీ విధివిధానాలు నచ్చడం లేదు. అందుకే రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నాను. అతి త్వరలో కేసీఆర్‌కు నా రాజానామా లేఖ పంపిస్తా. తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రిగా రాజయ్య పనిచేశారు. ఆయన రాజీనామాతో వరంగల్‌లో రాజకీయ సమీకరణాలు మారనున్నాయి.

# గ్యాస్ పథకం ప్రారంభానికి ప్రియాంకను ఎలా ఆహ్వానిస్తారు

ఇంద్రవెల్లి సభతో ఎంత ఖర్చు పెట్టారో చెప్పాల్సిందే

ఛార్టెడ్ ఫ్లైట్లలతో తిరుగుతూ ప్రజాధనం వృదా చేస్తున్న సిఎం

పూలే విగ్రహం కోసం 12న ఇందిరాపార్క్ వద్ద ధర్నా

మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత వెల్లడి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రూ.500లకే గ్యాస్ పథకం ప్రారంభానికి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంకాగాంధీని ఆహ్వానించడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభ్యంతరం వ్యక్తంచేశారు. ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంకా గాంధీని ఏ హోదాలో ఆహ్వానిస్తారని ఆమె ప్రశ్నించారు. శనివారం కవిత మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలకు పార్టీ నేతలను ఆహ్వానిస్తే నల్ల బెలూన్లు ఎగరేస్తామని స్పష్టం చేశారు. ఇంద్రవెల్లిలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్ధరహితం అని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. అమర వీరులకు కూడా కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంద్రవెల్లిలో ఉదయం ప్రభుత్వ కార్యక్రమం జరిగితే సాయంత్రం పార్టీ సభ నిర్వహించారని పేర్కొన్నారు. ఇదంతా ప్రజాధనం దుర్వినియోగం కాదా అని ప్రశ్నించారు. శుక్రవారం ఇంద్రవెల్లిలో జరిగిన సభ ఖర్చెంత అని నిలదీశారు. 'సీఎం రేవంత్ రెడ్డి చార్టర్డ్ ఫ్లైట్లలో ఢిల్లీకి వెళుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనల ఖర్చు ఎంతని ప్రశ్నించారు. తనకు కాన్వాయ్ అక్కర్లేదని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆయన కాన్వాయ్ హైదరాబాద్ నగరంలో వెళుతుంటే ట్రాఫిక్ జామ్ అవుతున్నదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. 'మేం పాలనను వికేంద్రీకరించాలని కోరుకున్నాం. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరుతో కేంద్రీకరణ కోరుకుంటున్నది. ప్రజా దర్బార్ ఒక రోజు మురిపమే. సీఎం రేవంత్ రెడ్డి ఒక్కరోజే ప్రజా దర్బార్‌కు వచ్చారు. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పిన బాటనే కోరుకుంటున్నారు' అని అన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

గ్రూప్-1 నోటిఫికేషన్‌పై పెదవి విప్పని సిఎం రేవంత్

మేనిఫెస్టో హామీ ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలి

కరీంనగర్ ఎంపి బండి సంజయ్ డిమాండ్

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసమే మోసపూరిత హామీలు ఇచ్చిందని, మేనిఫెస్టోను పట్టించుకోవడం లేదని బీజేపీ ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల మేనిఫెస్టో భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటిదని రేవంత్ రెడ్డి అన్నారని.. ప్రతి హామీని అమలు చేస్తామని వందల సార్లు చెప్పి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారని చెప్పారు. కానీ సీఎం అయ్యాక రేవంత్ రెడ్డి మాట తప్పుతున్నారని.. అందుకు సాక్ష్యం మీ మేనిఫెస్టోనే అన్నారు.కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం.. అధికారంలోకి రాగానే 2024 ఫిబ్రవరి 1వ తేదీన గ్రూప్ -1 నియామకాలను చేపట్టాల్సి ఉంది. అందులో డిప్యూటీ కలెక్టర్, డీఎస్పీ, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్లు మొదలుకుని 24 రకాల పోస్టులను భర్తీ చేస్తామని మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొందని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. ఫిబ్రవరి 2 గడిచినా కానీ ఇప్పటి వరకు జాబ్ నోటిఫికేషన్ల ఊసే లేదని.. కనీసం నోటిఫికేషన్ కు సంబంధించి ప్రకటన కూడా లేదన్నారు. మీరు పవిత్రంగా భావించే భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటి మేనిఫెస్టోను మీరే అమలు చేయకుంటే ఎట్లా అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. పవిత్ర గ్రంథమంటే మీకు అంత చులకనా? ఎలక్షన్ వరకే మేనిఫెస్టో మీకు పవిత్ర గ్రంథమా? తరువాత మీకు అది చిత్తు కాగితమా? అంటూ మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మంది నిరుద్యోగులు పదేళ్లుగా ఉద్యోగాల్లేక అల్లాడుతున్నరని కాంగ్రెస్ నేతలే పలుమార్లు ప్రస్తావించారు. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ సర్కార్ నిరుద్యోగులను పట్టించుకోవడం లేదన్నారు.

# ప్రభుత్వ సలహాదారుగా షబ్బీర్ బాధ్యతలు

అభినందించిన మంత్రులు జూపల్లి, పొంగులేటి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులైన మహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని కార్యాలయంలో ప్రార్థనల అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టారు.రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ సలహాదారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన షబ్బీర్‌ను రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణ రావు, బీసీ కమిషన్ చైర్మన్ కఅష్ణ మోహన్ రావు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.షబ్బీర్‌ను కలిసిన వారిలో న్యూ ఢిల్లీలో ప్రభుత్వ సలహాదారు మల్లు రవి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఉమర్ జలీల్, గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి నవీన్ నికోలస్, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.





# కాంగ్రెస్ ఆయా..కరెంట్ గయా...

గత పదేళ్లలో కరెంట్ పోయిన దాఖలా లేదు

గ్రామీణ ఓటర్లు మోసపోయి కాంగ్రెస్‌కు ఓటేశారు

హైద్రాబాద్ ప్రజలు అభివృద్ధి చూసి ఆదరించారు

కూకట్‌పల్లి సమీక్షలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

హైదరాబాద్ నగరంలో జరిగిన అభివృద్ధి చూసి గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అయితే మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మారని కేటీఆర్ ఆరోపించారు. పదేళ్లలో కరెంట్ పోలేదని.. కానీ ఇప్పుడు కాంగ్రెస్ రాగానే కరెంట్ పోతుందన్నారు. శనివారం కూకట్‌పల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. డిసెంబర్9న రైతులను లోన్లు తెచ్చుకోవాలని అన్నారని.. ఇప్పటి దాకా రుణమాఫీ చేయలేదని అన్నారు. డిసెంబర్ 9, జనవరి 9 పోయింది ఫిబ్రవరి 9 వచ్చింది ఇంకా రుణమాఫీ కాలేదంటూ ఎద్దేవా చేశారు. 500 రూపాయల బోనస్ రైతులకు ఇస్తామన్నారు ఇవ్వలేదన్నారు. 70 ఏళ్ల వ్యక్తి కేసీఆర్‌ను నోటికొచ్చినట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. సీఎం స్థాయి మరిచి కేసీఆర్‌ను తిడుతున్నారని మండిపడ్డారు. మార్చి 17 తర్వాత రేవంత్ రెడ్డికి గట్టి సమాధానం ఇస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని అంటున్నారన్నారు. పదేళ్లు మోడీ తమకు సహకరించకపోయినా తాము ఇచ్చిన హామీలు నెరవేర్చామని అన్నారు. 29 వేల లీటర్ల వరకు మంచినీటిని ఉచితంగా ఇచ్చిన ఘనత కేసీఆర్‌దని చెప్పుకొచ్చారు. ఇప్పుడు మంచి నీటికి చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. 'మన కోసం తెగించి కొట్లాడే ఎంపీలు ఉండాలని... డూ డూ బసవన్నలు కాదన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో అన్ని నియోజక వర్గాలను గెలుచుకున్నామన్నారు. ప్రజల తీర్పే శిరోధార్యమన్నారు. ఇప్పుడు ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. రైతులు రైతుబంధు కోసం ఫోన్‌ల వైపు చూస్తున్నారన్నారు. ఫ్రీ బస్‌తో మహిళలు కొట్లాడుకుంటున్నారని.. పథకం మంచిదే.. కానీ బస్‌లను పెంచాలని సూచించారు. ఆటో కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల తరుపున పోరాడడానికి బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ప్రజా పాలనలో అప్లై చేసుకున్న వారికి లబ్దిచేకూరే వరకు పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. కూకట్ పల్లి స్థానంలో గెలిచి బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించిందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మీద సీఎం రేవంత్ రెడ్డి నోరు పారేసుకుంటున్నాడని కేటీఆర్ ఆక్షేపించారు. తమకు నోరు ఉందని, వంద రోజుల వరకూ తామూ ఓపిక పడతామన్నారు. ఇప్పుడు హైదరాబాద్ గల్లీల్లోకి వాటర్ ట్యాంకర్లు వస్తున్నాయన్నారు.



# తెలంగాణ రాకుంటే రేవంత్ ఎక్కడ?

తెలంగాణ కోసం కెసిఆర్ చేసిన త్యాగాలు మరిచారా

దేశంలో అత్యంత సంస్కారహీనమైన నేత రేవంత్

భద్రాచలం బిఆర్ఎస్ సమీక్షలో హరీష్ రావు విమర్శలు

భద్రాచలం, అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెనకడుగు వేస్తే తెలంగాణ వచ్చేదా అని బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే టీ హరీశ్ రావు అన్నారు. తెలంగాణ రాకపోతే రేవంత్ సీఎం అయ్యేవాడా అని ప్రశ్నించారు. శనివారం ఆయన భద్రాచలం పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. దేశంలోనే అత్యంత సంస్కారహీనమైన సీఎం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు నోరు తెరిస్తే అబద్ధమేనని హరీశ్ రావు ఆరోపించారు. అసెంబ్లీలోనూ అబద్ధాలే.. ఆదిలాబాద్ లోనూ అబద్ధాలేనని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు నాలుగు మెడికల్ కాలేజీలు ఇచ్చింది బీఆర్ఎస్సే అని గుర్తు చేశారు. కాంగ్రెస్ తెచ్చిన మార్పు సున్నా అని హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలకు తిట్ల పురాణం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఇదేనా కాంగ్రెస్ పార్టీ తెచ్చిన మార్పు అని నిలదీశారు. రాష్ట్రంలో తిరోగమనం మొదలైందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్ అయ్యాయని చెప్పారు. అదానీతో కాంగ్రెస్ పార్టీ ఒప్పందాలు చేసుకున్నదని ఆరోపించారు. దాసోజ్ శ్రవణ్,



సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా తమ ప్రభుత్వం నామినేట్ చేస్తే గవర్నర్ తిరస్కరించారని హరీశ్ రావు ఆక్షేపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించగానే ఆమోదించారు. ఎవరు ఎవరు కుమ్మక్కయ్యారని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతలు బండి సంజయ్, ఈటల రాజేందర్ లను బీఆర్ఎస్ పార్టీ ఓడించిందని గుర్తు చేశారు. సీనియర్ సిటిజన్లకు ప్రకటించిన పెన్షన్ రూ.4000 కాదు కదా.. ఇప్పటి వరకూ ఇచ్చిన రూ.2000 పెన్షన్ కూడా ఇవ్వలేదని హరీశ్ రావు గుర్తు చేశారు. రోజూ కరంట్ ఆరుసార్లు పోతున్నదని ప్రజలు చెబుతున్నారని అన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలు అన్నీ ఇన్నీ కాదని, ఆరు లక్షల మంది ఆటో డ్రైవర్లను రోడ్ల మీదకు ఈడ్చారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రుణ మాఫీ హామీ సంగతేమిటని హరీశ్ రావు ప్రశ్నించారు. తిట్ల పురాణం తప్ప మీరు చేసిందేమిటని నిలదీశారు. రైతులకు రుణ మాఫీ హామీ ఏమైందన్నారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై స్పందించరా: కెటిఆర్

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

తెలంగాణకు కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు లేకపోవడంపై సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. 'బీజేపీని ప్రశ్నించడానికి ఎందుకు భయపడుతున్నారు.. తెలంగాణ ప్రాజెక్టులు అన్యాయంగా కేఆర్ఎంబీకి అప్పగింతపై ఎందుకు మౌనంగా ఉన్నారు... కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర ప్రయోనాలు తాకట్టు పెడతారా..?' అని ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు.

# నేడు హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు

అభివృద్ధికె పట్టం కట్టండి ఎన్నికల అధికారులు



కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:

కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం నిర్వహించనున్నట్లు ఎలక్షన్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎలక్షన్ అధికారులైన రాములు, టైల్స్ శ్రీనివాస్, ఏక్ నాథ్ దున్గే మాట్లాడుతూ ఫిబ్రవరి 4 న (ఆదివారం) జరగబోయే హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో సొంత ఇంటి యజమానులు ఇంటికి ఒక్కరు ఓటు వేసి కాలనీ అభివృద్ధికి మరియు బస్సు సౌకర్యం కొరకు కృషి చేసే వ్యక్తులను ఎన్నుకొని అభివృద్ధి కి సహకరించగలరని విజ్ఞప్తి చేసారు.

# విద్యాభివృద్ధికి పి ఆర్ ఆర్ పౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయం - తహసీల్దార్ దేవసింగ్

నాంపల్లి, అక్షిత న్యూస్:

మండల కేంద్రంలోని శనివారం ఆదర్శ పాఠశాలలో పౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు గణితం సైన్స్ సబ్జెక్ట్ లాస్ట్ మినిట్ రివిజన్ పుస్తకాలు ఉచితంగా పంపిణి చేశారు.




ఈ స్థానిక తాసిల్దార్ దేవ సింగ్ ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను అందులో చదివే విద్యార్థుల భవితకు బంగారు బాట వేసే విధంగా విద్యార్థులకు చేయూతనివ్వడం శుభపరినామమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమ, గజ్జల సత్యం, చెల్లం శివ తదితరులు పాల్గొన్నారు.

# గోల్డెన్ ఓక్ స్కూల్‌లో ప్రపంచ చిత్తడినేలల దినోత్సవం

**వరంగల్, అక్షిత బ్యూరో**





వరంగల్, శివనగర్ లోని గోల్డెన్ ఓక్ స్కూల్ విద్యార్థినివిద్యార్థులు ప్రపంచ చిత్తడినేలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పాఠశాల సమీప ప్రాంతాలలో ర్యాలీ ని నిర్వహించి, అతి వేగంగా అంతరించిపోతున్న చిత్తడినేలలు-జలవనరులు, భౌగోళికపరంగా, జీవ వైవిధ్య పరంగా, మానవాళి మనుగడకు గల ప్రాముఖ్యత వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు డ్రాయింగ్ పెయింటింగ్ తోపాటు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఓరుగల్లు వైల్డ్ లైఫ్ ఆర్గనైసెషన్ వారు హన్మకొండ ప్రభుత్వ విద్య కళాశాలలో నిర్వరించిన డ్రాయింగ్ కాంపిటీషన్లో పాఠశాల విద్యార్థులు పాల్గొని మెరుగయిన ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విజయ్ కుమార్ మాట్లాడుతూ జలవనరులు మానవాళి మనుగడకు ఎంతో కీలకమని , అందుకే మానవ సంస్కృతి నదీ తీరాలలోనే విలసిల్లినదని, చిత్తడి నేలలనూ రక్షించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్ మనోహర్ రావు ఉపాధ్యాయిని-ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ పర్యటన వాయిదా



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 5 తేదీన జరుగవలసిన కోడంగల్ పర్యటన వాయిదా పడినట్లు కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ (కాడ )స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి. ఒక ప్రకటనలు శనివారం తెలిపారు. సీఎం బిజీ షెడ్యూల్ కారణంగా ఈ పర్యటన వాయిదా వేయడం జరిగిందిని ఎందుకు సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమాచారం అందినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన త్వరలోనే ఉంటుందని ఆయన తెలిపారు.

# రామన్నపేట సి.ఐని కలిసిన సాయికుమార్ గౌడ్.



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట సర్కిల్ బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు ను భోగారం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ మోయిన్, జెల్లా శ్రీనివాస్, గోగు సురేష్, అంతటి సంపత్, బైకాని నరేష్, రాపోలు నాగరాజు, మెట్టు మధు, గోగు మహేష్, చల్ల అశోక్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చార్మినార్ ఎక్స్ ప్రెస్ దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

శేరిలింగంపల్లి నియోజక వర్గం స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చేతుల మీదుగా చార్మినార్ ఎక్స్ ప్రెస్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ దినపత్రికల్లో వచ్చే సంఘటనలు సమాజంలో ఉపయోగపడే వార్తలు రాస్తూ ఎంతో విలువలతో కూడుకున్న వాస్తవాలు రాస్తూ ప్రతినిత్యం దినపత్రికల్లో చూస్తూ ఉంటాం కనుక ప్రతి వార్తాపత్రికను అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ ప్రతినిత్యం చదువుతూ కొత్త విషయాలను తెలుసుకుంటూ సమాజానికి ఎంతో ఉపయోగపడే మనకు తెలియని విషయాలను తెలియపరుస్తూ ప్రతినిత్యం ప్రజలతో ప్రజా సమస్యలు రాస్తూ మన రాష్ట్రానికి పాత్రికేయ మిత్రులు ఎంతగానో ఉపయోగపడతారు ఈ నూతన సంవత్సర క్యాలెండర్ చార్మినార్ ఎక్స్ ప్రెస్ దినపత్రిక యజమాన్యంకు శుభాబి నందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్లు మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి హాఫీజ్పేట్ డివిజన్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ శేరిలింగంపల్లి చార్మినార్ ఎక్స్ ప్రెస్ ఇంచార్జ్ జర్నలిస్ట్ రామచందర్ రిపోర్టర్ కొండ శ్రీనివాస్ రిపోర్టర్ కక్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరనున్న స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డా,తాటికొండ రాజయ్య

**వరంగల్, అక్షిత బ్యూరో:**



కాంగ్రెస్ పార్టీలోకి స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్. తాటికొండ రాజయ్య చేరే అవకాశం. తనకు గత అసెంబ్లీ ఎన్నికల్లో సీటు ఇయక పోవుడు తన పై ఉద్దేశపూర్వకంగా వచ్చిన అభియోగాలను అధిష్టానం పరిగణలోకి తీసుకుని తన స్థాయి తగ్గించి ప్రస్తుత ఘనపూర్ ఎమ్మెల్యే అయిన కడియం శ్రీహరి కి పార్టీ టికెట్ ఇచ్చి తనను అవమానించడం మొదటి మంత్రి వర్గం లో ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి మధ్యలోనే పదవిచితున్ని చేయడం వంటి అనేక కారణాలతో నే కాకుండా పూర్వం కాంగ్రెస్ పార్టీ నుండి సంబంధాలు ఉండడం ఆ పార్టీ తోనే రాజకీయ నాయకునిగా ఎదిగిన అనేక విషయాల పై రాజయ్య కాంగ్రెస్ పార్టీ తీర్థం సొంత గూటికి చేరుకునేలా చేశాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరే అంశంపై తమ ముఖ్య అనుచరులతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. నేడు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి.. ఈనెల 10న కాంగ్రెస్ పార్టీలో చేరవచ్చు అంటున్న ఆయన అనుచర వర్గం చేరిక అనివార్యం ఎపుడనేది తేలాల్సి ఉంది. అదే బాటలో మరి కొంత మంది మాజీలు కాంగ్రెస్ లో చేరిన తెరాసా ప్రస్తుత మంత్రి వర్గ పెద్దలలో మంతనాలు సాగిస్తున్నట్లు సమాచారం.

# మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 5000 ఆర్థిక సాయం

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**

కడ్తాల్ మండలంలోని మర్రిపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన గొట్టె కాశయ్య కుటుంబ సభ్యులను గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం కాశయ్య కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి ఏ ఆపద వచ్చిన ఆదుకోవడానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ రైతు కోఆర్డినేటర్ వీరయ్య డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్ భాగ్యమ్మ జంగయ్య మాజీ ఉపసర్పంచ్ నరసింహ నాయకులు భాస్కర్ రెడ్డి కృష్ణారెడ్డి నరేందర్ జంగయ్య బిక్షపతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సెవెన్ సీటర్స్ ఆటో డ్రైవర్లకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి





**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

శనివారం ఎల్.బి.నగర్ సెవెన్ సీటర్స్ ఆటో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సెవెన్ సీటర్స్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలను సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దానిలో బాగంగా బి.ఎన్.రెడ్డి .నగర్ నుంచి సంతోష్ నగర్, ఎల్.బి.నగర్ నుంచి సంతోష్ నగర్ వరకు గతంలో ఆటోలో నడపడం జరిగేది. కానీ ప్రస్తుతం ట్రాఫిక్ పోలీస్ అధికారులు సంతోష్ నగర్ వరకు రాకుండా కేవలం ఆర్.టీ.సీ. కాలనీ వరకు మాత్రమే అనుమతించడం జరుగుతుంది. దింతో ప్రయాణికులు ఎవరు మా ఆటో ఎక్కడం లేదని తెలిపారు .అలాగే ఒకవేళ వెళ్లినట్లు అయితే చాలన్లు రాయడం జరుగుతుంది అని తెలిపారు .కావున మీరే మా యందు దయ తలచి పోలీస్ ఉన్నత అధికారులచే మాట్లాడి మమ్మల్ని ఆదుకోవాలని కోరారు. దానికి గాను సుధీర్ రెడ్డి వెంటనే సంబంధించిన సంతోష్ నగర్ మరియు ఎల్.బి.నగర్ ట్రాఫిక్ ఏ.సీ.పీ. తో ఫోన్లో మాట్లాడడం జరిగింది. ఆటో డ్రైవర్ల ఇబ్బందులు వారికి వివరించడం జరిగింది .దానిలో బాగంగా రెండు రోజుల్లో సంబంధించిన పోలీస్ అధికారులచే సమావేశం ఏర్పాటు చేసి తగు న్యాయం చేస్తామని సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు .దానికి ఆటో డ్రైవర్స్ యూనియన్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో సెవెన్ సీటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సంతు యాదవ్ ,ఉపాదక్షులు ఖాన్ పాషా,అజీమ్,జనరల్ సెక్రటరీ మహేందర్ ,జాయింట్ సెక్రటరీ నర్సింహా,కోశాధికారి లింగం, సభ్యులు లింగమయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు గా ఎన్నికైన షబ్బీర్‌అలీకి సత్కారం....



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఎస్సి,ఎస్టీ,బీసీ,మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ షబ్బీర్ అలీ ని వారి కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం రోజున కార్యకర్తలతో కలిసి వారిని శాలువాతో సత్కరించి,పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలియచేసారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నీ వర్గాల ప్రజలకి రాజకీయ భాగస్వామ్యం ఇచ్చి గౌరవిస్తుందని ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ తెలియ జేశారు.

# సి సి రోడ్ పనుల ను పరిశీలిస్తున్న జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**వనస్థలిపురం,అక్షిత ప్రతినిధి**

శనివారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని హరి హర పురం కాలనీ త్రిశక్తి ఆలయం వద్ద వేస్తున్న సిసి రోడ్ పనులను బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు జి హెచ్ ఎంసి ఏ ఈ నరేంద్ర తేజ తో కలిసి పరిరక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు శంకరయ్య గౌడ్ మరియు జి హెచ్ ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి

**పబ్లిక్ పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా**

**సన్నద్ధం కావాలి**

**సమాజసేవలో పాల్గొనేందుకు**

**యువత ముందుకు రావాలి**

**ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షల్లో 10/10 గ్రేడ్ సాధించిన ప్రతి విద్యార్థికి రూ.2000 నగదు పారితోషికం, మెమెంటో, పతకం అందజేస్తాం**







**లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, స్టేషనరీ పంపిణీ**

**హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో తమ స్థైర్యాన్ని కోల్పోవద్దని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కోరారు. తాను నిర్వర్తిస్తున్న కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని యువత, తన మిత్రబృందం సోషల్ సర్వీస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. శనివారం నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లో తెలంగాణ హైకోర్టు న్యాయవాది భరత్ చంద్ర అభ్యర్ధన మేరకు, ఆర్థిక సహకారంతో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు, ఎగ్జామ్ స్టేషనరీ పంపిణీ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ కెకె జయరాజన్ తో కలిసి ఆయన నిర్వహించారు. అనంతరం హమీద్ షేక్ మాట్లాడారు. పబ్లిక్ పరీక్షలు ఆసన్నమవుతున్న నేపథ్యంలో విద్యార్థులంతా ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు హాజరయ్యేందుకు సన్నద్ధం కావాలని కోరారు. విద్యార్థులంతా మానసిక ఒత్తిడి నుంచి దూరంగా ఉండాలని, ప్రణాళికాబద్ధంగా పాఠ్యాంశాలను చదువుకోవాలని సూచించారు. నిరంతర ప్రక్రియగా తరగతిలో నేర్చుకున్న అంశాలపై పునశ్చరణ చేపట్టాలని కోరారు. సంబంధిత విషయానికి సంబంధించిన ఉపాధ్యాయుల మార్గదర్శనం తీసుకొని పబ్లిక్ పరీక్షల్లో అద్భుత ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులంతా మోడల్ ప్రశ్న పత్రాలను పునఃశ్చరణ చేసుకోవాలని కోరారు. శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుందని జాతిపిత మహాత్మాగాంధీ చెప్పిన సూక్తిని విద్యార్థులంతా ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని హమీద్ షేక్ తెలిపారు. ఈ ఏడాది ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షల్లో 10/10 గ్రేడ్ సాధించిన ప్రతి లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థికి తమ సంస్థ ద్వారా రూ. 2000 నగదు పారితోషికం, మెమెంటో, పతకం చొప్పున అందజేయనున్నట్టు హమీద్ షేక్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# ఉద్యోగ భర్తీపై ఉత్తుత్తి మాటలు

ఇంకొన్ని నెలల్లో ఎన్నికల ఢంకా మోగనున్న నేపథ్యంలో బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఎంపిక ప్రక్రియను ప్రకటించింది. మొత్తం 6,100 పోస్టులను భర్తీ చేస్తామని, దశల వారీగా టెట్, ఆ తదుపరి డీఎస్సీ నిర్వహిస్తామని, ఒకట్రెండు రోజుల్లోనే నోటిఫికేషన్ వెలువరిస్తామని తెలిపింది. ఎన్నేళ్లుగానో ఎదురుచూస్తున్న ఉపాధ్యాయ అభ్యర్థులకు ఈ వార్త గొప్ప ఉత్సాహాన్ని కలిగించాలి. కానీ, అందుకు బదులు భారీ ఆశల మీద నీళ్లు కుమ్మరించిన నిరాశా భావన వారిని ఆవరించింది. అభ్యర్థుల ఆశలకు తగ్గట్టుగా కాక అధికార పార్టీ ఎన్నికల అవసరాలకు తగ్గట్టుగా, తూతూమంత్రంగా ఈ ప్రకటన ఉండటమే అందుకు కారణం.తాము అధికారంలోకి రాకమునుపు, చంద్రబాబు ఏలుబడిలో రాష్ట్రం ఉన్నప్పుడు- ఉద్యోగ, నిరుద్యోగ బృందాల మీద జగన్ ఎంతో ప్రేమ ఒలకపోశారు. రాష్ట్రంలో 23 వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉండగా, వాటిని భర్తీ చేయకుండా చంద్రబాబు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నలు గుప్పించారు. తాము అధికారంలోకి వచ్చీ రాగానే మెగా డీఎస్సీని ప్రకటించి, అటు పాఠశాల విద్యను, ఇటు ఉపాధ్యాయ అభ్యర్థుల జీవితాలను ఉద్ధరిస్తామని హామీలు గుప్పించారు. కానీ, పీఠం ఎక్కాక ఆ విషయం పూర్తిగా మర్చిపోయారు. పాఠశాల విద్యలో పెను మార్పులు తెస్తున్నామంటూ హడావిడి చేయటం నిత్య కృత్యంగా పెట్టుకున్నారు. విలీనం పేరుతో వేలాది పాఠశాలలను మూసేసి, పోస్టులను కుదించారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, పాఠశాలలకు హంగులూ అలంకరణ ఇత్యాది అంశాలపై ప్రచారార్భాటం చేశారు.



బోధనకు అవసరమైన పోస్టుల భర్తీని మాత్రం సంపూర్ణంగా విస్మరించారు. దీంతో, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఐదారు లక్షల మంది ఉపాధ్యాయ అభ్యర్థులకు మరో ఐదేళ్ల వయసు మీరింది. ప్రభుత్వ ఉద్యోగం పొందగలమన్న ఆత్మవిశ్వాసం వారిలో రోజురోజుకూ సన్నగిల్లుతోంది. ఈ దశలో ప్రభుత్వం ఉన్న ఖాళీలను దాచిపెట్టి, కంటితుడుపు చర్యగా పోస్టుల భర్తీని ప్రకటించటం నిరుద్యోగులను మోసగించటమే! పైగా చంద్రబాబు హయాంలో మొదలు పెట్టిన అరకొర జీతపు రెండేళ్ల అప్రంటిస్ పద్ధతిని మళ్లీ తీసుకురావడం మరీ అన్యాయం. ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల పోరాటంతో 2010లో రద్దు చేయబడ్డ ఆ విధానాన్ని మళ్లీ అమలు చేయబూనటం ఘోరం.

ఈ మొత్తం వ్యవహారం ఏదో ఒక విధంగా నిరుద్యోగులను మభ్యపెట్టటమే జగన్ ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోంది. అదే సమయంలో 2025 జూన్ నుంచి అంతర్జాతీయ స్థాయి బోధన అందిస్తున్నామంటూ ఇంటర్నేషనల్ బాకలారియట్ (ఐబి) ప్రతినిధులతో ఒప్పందం చేసుకోవడం ప్రభుత్వ విద్యారంగంలోకి ప్రయివేటును చొప్పించటమే అవుతుంది. ఇప్పటికే బైజూస్‌తో ఒప్పందం ఉండనే ఉంది. ఒకవైపు ప్రభుత్వ ఉపాధ్యాయులను కుదించటం, మరోవైపు ప్రభుత్వ విద్యాసంస్థల్లోకి కార్పొరేట్లను చొప్పించటం ఆందోళన కలిగించే అంశం.వివిధ వృత్తివిద్యల్లో శిక్షణ పొందిన వారు, ఉన్నత విద్యార్హతలు ఉన్నవారూ అందుకు తగిన ఉద్యోగాల్లో చేరి, స్థిరపడాలనుకోవడం సహజం. కానీ, అందరికీ, అన్నిటికీ సచివాలయ ఉద్యోగ కల్పనే గొప్ప ఘనతగా రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోంది. గ్రామ సచివాలయాల్లో లక్షా 34 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకుంటోంది. గతేడాది జరిగిన వైజాగ్ సమ్మిట్లో 13 లక్షల కోట్ల పెట్టుబడులతో, 6 లక్షల ఉద్యోగాలను కల్పించే 340 ఒప్పందాలు జరిగాయని సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రే అప్పట్లో గొప్పగా చెప్పారు. ఏడాది కాలం గడిచినా అందులో నాలుగో వంతు అయినా అమల్లోకి రాలేదు. ఒకపక్క పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు ఎదురుచూస్తున్నప్పుడు చేయాల్సింది చేయకుండా తాము చేసిందే గొప్పన్నట్టు టాం టాం వేసుకోవడం అర్థరహితం, మోసపూరితం.మంత్రివర్గం ఆమోదించిన ఇతర అంశాల్లో విద్యుత్‌రంగంలో ప్రయివేటు పెట్టుబడులకు అవకాశం ఇవ్వడం ఒకటి. ఆ పేరుతో వేలాది ఎకరాల భూమినీ ఆయా సంస్థలకు అప్పనంగా కట్టబెట్టటమే దీని అసలు ఉద్దేశం. ఇలా మౌలిక రంగాలు అన్నిటిలోకీ ప్రయివేటు సంస్థల జోక్యాన్ని, పెత్తనాన్ని నెమ్మది నెమ్మదిగా పెంచటం%ూ% తరువాతి కాలంలో ప్రజలపై పెను భారాలకు దారి తీస్తుంది. ప్రపంచీకరణ విధానాలను నెత్తిన పెట్టుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ఈ తరహా ఒరవడితోనే సాగుతున్నాయి. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పిన మోడీ, ప్రతి ఏటా జనవరిలో జాబ్ కేలండరు అని ఊరించిన జగనూ మాట మీద నిలబడలేదు. ఇచ్చిన హామీలకు కట్టుబడని పాలకులకు యువతే తగిన గుణపాఠం చెబుతుంది!

# ఇన్వెస్టర్లకు ఓటింగ్ హక్కులుండవు

## సీఈవో మార్పుపై బైజూస్

న్యూఢిల్లీ,

సీఈవో లేదా యాజమాన్య మార్పుపై ఇన్వెస్టర్లకు ఎటువంటి ఓటింగ్ హక్కులూ ఉండవని ఎడ్యుటెక్ దిగ్గజం బైజూస్ స్పష్టంచేసింది. బైజూస్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు, యాజమాన్య నియంత్రణ నుంచి వ్యవస్థాపకుల్ని తొలగించేందుకు అత్యవసర సర్వసభ్య సమావేశాన్ని (ఈజీఎం) నిర్వహించాలంటూ కంపెనీలో పెట్టుబడులు చేసిన ఇన్వెస్టర్లు డిమాండ్ చేసిన నేపథ్యంలో శుక్రవారం బైజూస్ బ్రాండ్ నేమ్‌తో కార్యకలాపాలు నిర్వహిస్తున్న థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ వివరణ ఇచ్చింది. వ్యవస్థాపకుడు, గ్రూప్ సీఈవో బైజూస్ రవీంద్రన్‌ను మార్చడానికి కొంతమంది ఇన్వెస్టర్లు ఈజీఎం జరపాలంటూ ప్రకటనలివ్వడం విచారకరమని థింక్ అండ్ లెర్న్ పేర్కొంది. ఆర్థిక దుర్వినియోగం, పాలనా లోపాల కారణంగా డైరెక్టర్ల బోర్డును పునర్వ్యవస్థీకరించే తీర్మానం చేసేందుకు డాయిష్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ ప్రోసుస్ నేతృత్వంలో ఇన్వెస్టర్లు విడుదల చేసిన ఈజీఎం నోటీసులో పేర్కొన్నారు. ఈ నోటీసుకు జనరల్ అట్లాంటిక్, పీక్ వీఎక్స్, సోఫినా, చాన్ జుకర్‌బర్గ్, ఓవెల్, శాండ్స్ వంటి ఇన్వెస్టర్ల మద్దతు ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వీటన్నింటికీ కలిపి బైజూస్‌లో 30 శాతం వాటా ఉంది.

### రైట్స్ ఇష్యూకు అవాంతరం

ఈ వారంలోనే బైజూస్‌కు చెందిన యూఎస్ సబ్సిడరీ అల్ఫా అమెరికా కోర్టులో దివాలా పిటిషన్ దాఖలు చేసింది. మరో వైపు బైజూస్‌కు వర్కింగ్ మూలధనం కొరవడటంతో ఉద్యోగులు వేతనాల చెల్లింపులో జాప్యం జరుగుతున్నదని వార్తలు వెలువడుతున్నాయి. ఇదే సమయంలో కొన్ని ఫండ్స్ ప్రస్తుత యాజమాన్యాన్ని మార్చాలన్న డిమాండ్ కారణంగా ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కేందుకు బైజూస్ చేపట్టిన రైట్స్ ఇష్యూకు ఆవాంతరం ఏర్పడిందని విశ్లేషకులు అంటున్నారు. నిర్వహణా అవసరాలకు తాము ప్రతిపాదించిన 200 మిలియన్ డాలర్ల రైట్స్ ఇష్యూకు మెజారిటీ షేర్‌హోల్డర్ల మద్దతు లభించిందని, అయితే దురదృష్టవశాత్తూ కొద్దిమంది ఇన్వెస్టర్లు లేవనెత్తిన సమస్యలతో కంపెనీ, ఉద్యోగులు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తున్నదని బైజూస్ విడుదల చేసిన ప్రకటనలో వాపోయింది. వ్యవస్థాపకుడు ఒక బిలియన్ డాలర్లు పెట్టుబడి చేయడం మినహా గత రెండేండ్లుగా వెలుపలి ఇన్వెస్టర్ల పెట్టుబడులు కంపెనీలోకి రాలేదని, అందుచేతే త్వరితంగా నిధులు సమీకరించేందుకు రైట్స్ ఇష్యూ చేపట్టినట్టు బైజూస్ వివరించింది. ఈ ఇష్యూను పూర్తిచేస్తామన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసింది. బైజూస్ విలువ 22 బిలియన్ డాలర్లు ఉంటుందని 2022లో అంచనా వేయగా, కొద్దినెలలుగా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోవడంతో ఈ విలువకు భారీగా కోతపడినట్టు విశ్లేషకులు చెపుతున్నారు.

# ఊరించి ఉరుకులు పెట్టి.. అమ్మకాల ఒత్తిడితో ఆరంభ లాభాలు ఆవిరి

## ౦1,444 నుంచి ౦440కి పడిపోయిన సెన్సెక్స్

## ఇంట్రా-డేలో ఆల్‌టైమ్ హైకి నిఫ్టీ

## ఆకట్టుకున్న రిలయన్స్, ఇన్ఫీ, టీసీఎస్ షేర్లు

ముంబై,

దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిశాయి. అయితే ఉదయం ఆరంభంలో ఉన్న జోష్.. ఆఖర్లో ముగింపు సమయానికి మాత్రం లేదు. కొనుగోళ్ల మద్దతుతో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ ఒకానొక దశలో 1,444.1 పాయింట్లు లేదా 2 శాతానికి ఎగిసి 73,089.40 స్థాయిని తాకింది. ఇదే సమయంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) 429.35 పాయింట్లు లేదా 1.97 శాతం ఎగబాకి మునుపెన్నడూ లేనివిధంగా తొలిసారి 22,126.80 వద్దకు వెళ్లింది. ఈ ఏడాదిలో ఇప్పటిదాకా నిఫ్టీ ఆల్‌టైమ్ హై రికార్డుల్లోకి వెళ్లడం ఇది ఐదోసారి. ఈసారి రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్), ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) షేర్లు ఇన్వెస్టర్లను అమితంగా ఆకట్టుకోవడం కలిసొచ్చింది. కానీ ఇదే క్రమంలో మదుపరులు అమ్మకాల ఒత్తిడికి లోనవడంతో ఈ ఉత్సాహం కాస్తా ఆవిరవుతూ వచ్చింది. చివరకు సెన్సెక్స్ 440.33 పాయింట్లు లేదా 0.61 శాతం పెరిగి 72,085.63 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 156.35 పాయింట్లు లేదా 0.72 శాతం అందుకుని 21,853.80 వద్ద నిలిచింది.

### రంగాలవారీగా..

ఆయా రంగాలవారీగా చూస్తే.. చమురు-గ్యాస్ సూచీ 4.22 శాతం, ఎనర్జీ 3.44 శాతం, మెటల్ 2.95 శాతం, సర్వీసెస్ 2.22 శాతం, యుటిలిటీస్ 2.18 శాతం, ఐటీ 2.17 శాతం, పవర్ సూచీ 1.81 శాతం చొప్పున పెరిగాయి. పవర్‌గ్రిడ్, ఎన్టీపీసీ, టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, విప్రో, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు కూడా భారీగా పుంజుకున్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ విలువ బీఎస్ఈలో 2.18 శాతం ఎగిసి 2,914.75 వద్ద ముగిసింది. ఇంట్రా-డేలోనైతే 3.40 శాతం ఎగబాకి ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ.2,949.90 వద్దకు చేరింది. ఇక ఎన్ఎస్ఈలోనూ 2 శాతం పెరిగి రూ.2,913 వద్ద స్థిరపడింది. మరోవైపు ఈ ర్యాలీతో సంస్థ మార్కెట్ విలువ ఈ ఒక్కరోజే రూ.41,860.54 కోట్లు పెరిగి రూ.19,72,028.45 కోట్లకు చేరింది.

### ద్రవ్యలోటుతో..

'మధ్యంతర బడ్జెట్ మార్కెట్‌పై ఏ రకంగానూ ప్రతికూల ప్రభావాన్ని చూపలేదు. ప్రీ-ఎలక్షన్ ర్యాలీ కొనసాగిందనే చెప్పుకోవచ్చు. కానీ ద్రవ్యలోటు లక్ష్యంలో అంత భారీ తగ్గుదల.. బాండ్ ఈల్డ్స్‌లో క్షీణతకు దారితీస్తుంది. ఫలితంగా కార్పొరేట్ రుణ వ్యయాలు తగ్గుముఖం పడుతాయి. అంతేగాక పెట్టుబడుల కోసం మరిన్ని ప్రోత్సాహకాలను ఇవ్వాల్సి వస్తుంది' అని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రిసెర్చ్ హెడ్ ఇనోద్ నాయర్ అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం (2024-25) దేశ జీడీపీలో ద్రవ్యలోటును 5.1 శాతానికి కట్టడి చేస్తామని గురువారం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రకటన సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పిన విషయం తెలిసిందే. ఆపై ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను 4.5 శాతంగానే లక్ష్యాన్ని పెట్టుకున్నారు. ఇక ఈ ఆర్థిక సంవత్సరం (2023-24) ద్రవ్యలోటును 5.8 శాతానికి అదుపు చేస్తామన్న విశ్వాసాన్ని మోదీ సర్కారు కనబరుస్తున్నది. నిజానికి నిరుడు బడ్జెట్ ప్రకటన సమయంలో ఈసారి జీడీపీలో ద్రవ్యలోటు 5.9 శాతంగా అంచనా వేశారు. ఈ నేపథ్యంలోనే ఒక్క ఏడాదిలో ద్రవ్యలోటును 0.7 నుంచి 0.8 శాతం మేర తగ్గించాలని చూడటం కూడా మంచిది కాదన్న అభిప్రాయాలు ఇప్పుడు మార్కెట్ వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయి.

### గ్లోబల్ మార్కెట్లలో..

ఆసియాలోని ప్రధాన మార్కెట్లలో దక్షిణ కొరియా, జపాన్ సూచీలు లాభాల్లో ముగియగా.. చైనా, హాంకాంగ్ సూచీలు నష్టపోయాయి. అమెరికా మార్కెట్లు గురువారం భారీ లాభాలను అందుకున్నాయి. ఐరోపాలోని కీలక సూచీలైన జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్ సూచీలూ లాభాల్లోనే కదలాడుతున్నాయి. ఇదిలావుంటే బీఎస్ఈ మిడ్‌క్యాప్ సూచీ 0.80 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.49 శాతం చొప్పున పెరిగాయి. ఇక ఈ వారం మొత్తంగా సెన్సెక్స్ 1,384.96 పాయింట్లు లేదా 1.95 శాతం, నిఫ్టీ 501.2 పాయింట్లు లేదా 2.34 శాతం పుంజుకున్నాయి. గురువారం మాత్రం సెన్సెక్స్ 107 పాయింట్లు, నిఫ్టీ 28 పాయింట్లు నష్టపోవడం గమనార్హం. అంతేగాక విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) సైతం ఈక్విటీ మార్కెట్ల నుంచి ఈ ఒక్కరోజే రూ.1,879.58 కోట్ల పెట్టుబడుల్ని వెనక్కి తీసుకుపోయారు.





# ఇండిగో లాభం రెండింతలు




న్యూఢిల్లీ,

దేశీయ విమానయాన రంగంలో అగ్రగామి సంస్థ ఇండిగో అంచనాలకుమించి రాణించింది. డిసెంబర్ త్రైమాసికానికిగాను పన్నులు చెల్లించిన తర్వాత రూ.2,998.1 కోట్ల నికర లాభాన్ని గడించింది. 2022-23 ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.1,422.6 కోట్లతో పోలిస్తే రెండింతలు పెరిగింది.ఈ సందర్భంగా ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ మాట్లాడుతూ..ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో పన్నులు చెల్లించిన తర్వాత 30 బిలియన్ రూపాయల లాభాన్ని గడించినట్లు, వరుసగా ఐదో త్రైమాసికంలోనూ లాభాలు అందుకోవడం విశేషమన్నారు. కరోనాతో కుదేలైన విమానయాన రంగం తిరిగి కోలుకున్నదన్నారు. గత త్రైమాసికానికిగాను కంపెనీ ఆదాయం రూ.15,410.2 కోట్ల నుంచి రూ.20,062.3 కోట్లకు చేరుకున్నట్లు వెల్లడించింది. సమీక్షకాలంలో ప్యాసింజర్ విమాన టికెట్లపై వచ్చే ఆదాయం 30 శాతం పుంజుకొని రూ.17,157 కోబీవోఐ ప్రాఫిట్‌లో 62 శాతం వృద్ధిట్లు ఆర్జించింది.

# వైభవంగా భారత్ మొబిలిటీ ఎక్స్‌పో

## పలు మాడళ్లను ప్రదర్శించిన ఆటోమొబైల్ సంస్థలు

న్యూఢిల్లీ,

భారత్ మొబిలిటీ ఎక్స్‌పో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ ఎక్స్‌పోలో పలు ఆటోమొబైల్ సంస్థలు తమ మాడళ్లను ప్రదర్శించాయి. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ..2014 కంటే ముందు పదేండ్లలో 12 కోట్ల వాహనాలు అమ్ముడవగా, 2014 నుంచి ఇప్పటి వరకు 21 కోట్ల వాహనాలు దేశీయంగా అమ్ముడయ్యాయన్నారు. అలాగే పదేండ్ల క్రితం కేవలం 2 వేల ఎలక్ట్రిక్ వాహనాలు అమ్ముడవగా, ప్రస్తుతం ఈ సంఖ్య 12 లక్షల యూనిట్లకు చేరుకున్నాయన్న ఆయన..ప్యాసింజర్ వాహనాలు కూడా టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నాయని చెప్పారు. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2024లో మారుతి సుజుకీ, హ్యుందాయ్, టాటా మోటర్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టయోటా, బెంజ్, బీఎండబ్ల్యూలు పలు రకాల ఫ్యూయల్ టెక్నాలజీస్, సీఎన్‌జీ, హైబ్రిడ్, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రదర్శించాయి.



## విద్యార్థులే... ఉపాధ్యాయులు

### భారత్ హై స్కూల్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం...

### విద్యార్థులు "ఉపాధ్యాయులు"గా పాఠ్యాంశాలు బోధన



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతి హాస్పిటల్ వద్దగల భారత్ హైస్కూల్ (ఇంగ్లీష్ మీడియం) లో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులు, ప్రజాప్రతినిధులుగా తమ పాత్రను అత్యుత్తమగా వ్యవహరించి కరస్పాండెంట్ మొహమ్మద్ ఖాన్ డీన్ చాందిని మేడం ప్రశంసలు పొందారు. ఉపాధ్యాయులుగా విద్యార్థులు చేతిలో పుస్తకాలను పట్టుకొనితరగతి గదులకు వెళ్లి పాఠ్యాంశాల బోధించిన తీరు ఆకట్టుకుంది. ప్రతి విద్యార్థి విద్యార్థులందరు ఎంతో ఉత్సాహంగా తమ బాధ్యతలను అద్భుతంగా వ్యవహరించారు.భారతదేశ ప్రధానిగా మదార్,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అఫ్రిన్,నల్లగొండ జిల్లా కలెక్టర్ అఫీఫా, ప్రతి ఒక్కరు తమ పదవులో ఒదిగిపోయారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దళిత బంధు ఇప్పిస్తానని ఎవరైనా డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు....!

### బి ఆర్ ఎస్ మండల కోఆర్డినేటర్ ఫెరోజ్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



దళిత బంధు ఇప్పిస్తానని మండలంలోని ఎస్సీల దగ్గర... ఎవరైనా డబ్బులు తీసుకొని ఉంటే ఆ డబ్బులను వసూలు చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఫిరోజ్ శనివారము అన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, మాజీ సీఎం కేసీఆర్ దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో దళిత బంధు పథకాన్ని ప్రవేశపెడితే కొంతమంది దళారులు ఇదే అదునుగా చూసి దళితుల దగ్గర డబ్బులు వసూలు చేసినట్టుగా సోషల్ మీడియా, పత్రికలలో, మీడియా ద్వారా తెలిసిందన్నారు .బచ్చన్నపేట మండలంలో ఏ గ్రామంలో అయినా దళిత బంధు వచ్చిన వారైనా, దళిత బంధు రాని వారి దగ్గరైన, దళిత బంధు ఇప్పిస్తానని మీ దగ్గర ఎవరైనా డబ్బులు తీసుకుని ఉంటే అ డబ్బులను వసూలు చేసుకోవాలని, లేకపోతే నన్ను సంప్రదిస్తే అట్టి డబ్బులు వసూలు చేయడానికి నేను మీ వెంట ఉండి ఆ డబ్బులు వసూలు చేయడానికి సహాయం చేస్తానని అన్నారు. పార్టీని నష్టం చేసే వారు ఎంతటి వారినైనా కఠినంగా శిక్షిస్తామని పార్టీ క్రమశిక్షణ చర్యలు తప్పవని ఇలాంటి దళారులను ఏరి వేయడమే మా లక్ష్యం అన్నారు. 2001 నుండి తెలంగాణ ఉద్యమంలో కష్టపడిన వారు ఎవరు లబ్ధి పొందలేదని, మధ్య దళారులు లబ్ధి పొంది పార్టీకి నష్టం చేస్తున్న వారిని హెచ్చరించారు.

## షర్మిలపై అసభ్య పోస్టులపై స్పందించరా

### షర్మిల సేవలను విస్మరించిన జగన్

### మండిపడ్డ కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్

**హైదరాబాద్,**

షర్మిల రాజశేఖర్ రెడ్డి కూతురు కాదు' అని ఆరోపణలు చేస్తూ వచ్చిన పోస్టర్లపై కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... తల్లిని, చెల్లిని జగన్ దూరం పెట్టారని.. సొంత చెల్లికి అవమానం జరుగుతుంటే జగన్‌కు బాధ్యత లేదా అని ప్రశ్నించారు. షర్మిల, సునీతలపై జగన్‌కు గౌరవం లేదన్నారు. సొంత చెల్లెళ్ళపై ప్రేమ లేని జగన్ మహిళా సాధికారత అని ముచ్చట్లు చెబుతారని మండిపడ్డారు. షర్మిలపై విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. తనని బెదిరిస్తున్నారని వివేకా కూతురు బాధపడుతోందన్నారు. కాంగ్రెస్ లేకపోతే జగన్ ఎక్కడ ఉండేవారని వి.హనుమంతరావు ప్రశ్నించారు. షర్మిల రాజశేఖర్ రెడ్డి కూతురు కాదని ఆరోపణలు చేస్తూ పోస్టర్స్ వేస్తుంటే జగన్ సైలెంట్‌గా ఉండడం ఏంటని నిలదీశారు. జగన్ జైల్లో ఉన్నప్పుడు షర్మిల అన్నకి సపోర్ట్ చేశారని.. ఆయన సిఎం కావడానికి తనవంతుగా ప్రచారంతో కృషి చేశారని అన్నారు. అయితే రాజకీయాల కోసం జగన్ ఇంత దిగజారుతారా అంటూ విమర్శించారు. షర్మిలపై ఇలాంటి పోస్టర్స్ వేస్తుంటే బాధగా ఉందన్నారు. ఇప్పటికైనా చెడు సంప్రదాయాలని జగన్ పక్కన పెట్టాలని హితవుపలికారు. పవర్ ఉందని జగన్ ఎగిరెగిరి పడితే ప్రజలు బుద్ది చెప్తారని హెచ్చరించారు. జగన్ తన సొంత చెల్లెలిపై కక్ష సాధింపు మానుకోవాలన్నారు. సునీత న్యాయం కోసం పోరాడుతోందని తెలిపారు. షర్మిలపై పోస్టర్స్ వేసిన వాళ్లపై జగన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈరోజు చెల్లికి అవమానం జరుగుతున్నా జగన్ పట్టించుకోవడం లేదని.. రేపు తల్లికి అవమానం జరిగినా పట్టించుకోరని ఆగ్రహం వ్యక్తం చేశారు. షర్మిల ఏపీకి వెళ్ళగానే జగన్‌కు భయం పట్టుకుందన్నారు.



# ఆర్థిక ఉపశమనమేదీ?

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ ఎలాంటి కొత్తదనం లేకుండా పేలవంగా ఉన్నది. పూర్తిస్థాయి బడ్జెట్ కాదు, కనుక ప్రజలు దీనిపై పెద్దగా ఆశలేమీ పెట్టుకోలేదు. కాకపోతే సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రవేశపెడుతున్నది కనుక ఏవైనా జనాకర్షక అంశాలు ఉంటాయేమో అనుకున్నారు. కానీ, ఎలాంటి ఉరుములు, మెరుపులు లేకుండానే చప్పగా సాగింది ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగం. మౌలికరంగం మెరుగుదల, ద్రవ్యలోటు తగ్గింపుపైనే ఆమె ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారు. పెట్టుబడి వ్యయం లక్ష్యాన్ని 11 శాతం పెంచారు. ద్రవ్యలోటును 5.1 శాతానికి తగ్గిస్తామన్నారు. ఆదాయ పన్ను పరిమితి పెంపు గురించి ఒకప్పుడు బీజేపీ నేతలు ఊదరగొట్టేవారు.

కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పదేండ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా వెలువడిన ఈ చివరాఖరి బడ్జెట్‌లోనూ పన్ను పరిమితుల్లో గానీ, రాయితీల్లో గానీ ఎలాంటి వెసులుబాట్లు ప్రతిపాదించలేదు. ఇప్పటికే చేయాల్సినదంతా చేశాం.. ఇకపై చేయాల్సింది ఏమీ లేదనే ధోరణి ఆర్థికమంత్రి మాటల్లో వ్యక్తమైంది.

ఎన్నికల వేళ తాయిలాల జోలికి పోకుండా, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలను పెంచుకోవడం ప్రభుత్వంలో పెరిగిన ఆత్మవిశ్వాసానికి ప్రతీక అంటున్నారు బీజేపీ అనుకూల ఆర్థిక, రాజకీయ పరిశీలకులు. ఇక రూ.5 లక్షల కోట్ల జీడీపీ లక్ష్యం ఓవైపు వాయిదా పడుతుండగానే, 2030 నాటికి రూ.7 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థ సాధిస్తామంటూ ఆర్థికమంత్రి అరచేతిలో స్వర్గం చూపించే ప్రయత్నం చేశారు. ప్రజల తక్షణ సమస్యల కన్నా స్థూల ఆర్థికవృద్ధి మీదనే దృష్టి పెట్టడం బీజేపీ ప్రభుత్వానికి పరిపాటిగా మారింది.గత పదేండ్లలో భారత ఆర్థిక వ్యవస్థ సకారాత్మక పరిణామానికి గురైందని, ఆశలు పెరిగాయని ఆర్థికమంత్రి గొప్పగా చెప్పుకొన్నారు. జీడీపీ పెరిగినా తలసరి ఆదాయం పెరగని వింతైన, విలోమ పరిస్థితిలో భారత్ ముందుకు సాగుతున్నది. ధనిక–పేద అంతరాలు అంతకంతకూ అధికమవుతున్నాయి. ఆదాయాల తరుగుదల, ధరల పెరుగుదల మధ్యన నలిగిపోతున్న పేద, మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి ఉపశమనమూ బడ్జెట్‌లో లేకపోవడం ప్రభుత్వ ప్రాధాన్యతలకు మచ్చుతునక. టూరిజం అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరిస్తామని చెప్తూ లక్షద్వీప్‌లో మౌలిక వసతుల అభివృద్ధిని ప్రత్యేకంగా ప్రస్తావించడం గమనార్హం. అంతర్జాతీయ వివాదాలపై తెంపరితనపు స్పందనగా మారిన ఈ అంశం సున్నితమైన జీవావరణంతో ముడిపడి ఉన్నదనే విషయం విదితమే. పర్యాటక అభివృద్ధి పేరిట ప్రకృతి విధ్వంసం జరగకుండా చూడాలన్న పర్యావరణవేత్తల హెచ్చరికలపై తగు జాగ్రత్తలు తీసుకోవాల్సినఅవసరమున్నది.రైతులకు పెద్దపీట వేసినట్టు ఆర్థికమంత్రి చెప్పారు. కానీ, పలు కీలక అంశాల్లో రైతులకు నిరాశ కలిగించారు. పీఎం కిసాన్ యోజన కింద ఆర్థిక సాయాన్ని రూ.6 వేల నుంచి రూ.9 వేలకు, అలాగే పంటరుణాల లక్ష్యాన్ని పెంచుతారని ఆశించినప్పటికీ బడ్జెట్‌లో వీటికి చోటు దక్కలేదు. గత ఐదేండ్లలో రూ.లక్ష కోట్లకుపైగా వ్యవసాయ బడ్జెట్ నిధులను ప్రభుత్వం ఖర్చు చేయకుండా వెనక్కి తీసుకున్నదన్న విమర్శలు వచ్చిన నేపథ్యంలో వ్యవసాయ రంగంపై ప్రభుత్వ చిత్తశుద్ధి ప్రశ్నార్థకమవుతున్నది. రుణమాఫీకి అవకాశం ఉన్నప్పటికీ దాని జోలికి వెళ్లలేదు. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాల్సిన అవసరం ఇప్పుడు ఇదివరకటి కంటే ఎక్కువగా ఉన్నది. అందుకు అవసరమైన ఆర్థిక వెసులుబాటు కూడా ఉన్నప్పటికీ దానిని పట్టించుకోలేదు. ఇలా ప్రజల మీద భారం తగ్గించే అనేక అంశాలపై ఆర్థికమంత్రి శీతకన్ను వేయడంతో బడ్జెట్ అన్నివర్గాలకు అసంతృప్తినే మిగిల్చింది!



# బీసీలు పాలితులేనా? పాలకులయ్యేదెప్పుడు?

దేశంలో నేటికీ బీసీల భవితవ్యం కోసం జరగాల్సినంత కృషి జరగలేదు. రాజకీయ పార్టీలు బీసీలను ఓట్లేసే యంత్రాలుగానే చూశాయి తప్ప, వాళ్ల జీవన ప్రమాణాలను పెంచేందుకు చేసిందేమీ లేదు. బీసీల అభ్యున్నతి అంటే ఎన్నికల ముందు బీసీ డిక్లరేషన్‌లు ప్రకటించి చేతులు దులిపేసుకోవటమేనని గత 8 దశాబ్దాలుగా మనం చూస్తూనే ఉన్నాం. దేశానికి స్వాతంత్ర్యం వస్తే బహుజన మహాజనావళికి ఏం చేస్తారో చెప్పాలని 150 ఏండ్ల కిందటే మహాత్మా జ్యోతిబా ఫూలే అడిగిన ప్రశ్నకు నేటికీ సమాధానం దొరకలేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది కానీ, బీసీలకు అన్ని రంగాల్లో రావాల్సిన ఆర్థిక, రాజకీయ, సామాజిక స్వాతంత్ర్యం మాత్రం ఇంకా రాలేదు.బీసీలకు అన్ని రంగాల్లో దక్కాల్సిన వాటా దక్కలేదు. దేశంలో వలస భారతమంటే అది బీసీల కన్నీటి భారతమేనని చెప్పాలి. దేశంలో సగానికిపైగా ఉన్న బీసీల కులగణన ఇప్పటికీ జరగలేదు. కులగణన చేయాలన్న బీసీల డిమాండ్‌ను నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ మొదలుకొని నేటి ప్రధాని మోదీ వరకు అందరూ పక్కనపెట్టారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని రాహుల్‌గాంధీ చెప్తున్నారంటే కులగణన డిమాండ్‌ను ఇంతకాలం పాలకులు ఎంతలా తొక్కిపెట్టారో బీసీలకు బాగా అర్థం అయ్యింది. ఇంతకంటే దారుణం మరొకటి లేదు. బీజేపీ, కాంగ్రెస్ మాత్రమే కాదు, దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని పాలకులదీ అదే రీతి.

బీసీల అభ్యున్నతికి పాటుపడకపోగా, బీసీ కులాలన్నీ ఐకమత్యంగా ఉండవని, ఎప్పటికీ కలవవని, బీసీలు సమీకృతం కాకుండా కొన్ని పాలకపక్షాలు విషప్రచారం చేస్తూ వచ్చాయి. దీన్ని తిప్పికొట్టి బీసీలంతా ఒక్కతాటిపై నిలిచి కులగణన కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మించాలి. కులగణన చేసి చట్టసభల నుంచి స్థానిక సంస్థల దాకా బీసీల జనాభా దామాషా ప్రకారం సీట్లివ్వాలి. ఇందుకోసం రాష్ట్రస్థాయిలో, దేశ స్థాయిలో జమిలిగా ఉద్యమాలు జరగాలి. అది మహాత్మా జ్యోతిబా ఫూలే చూపిన అహింసామార్గంలో శాంతియుత మహోద్యమంగా మారాలి. ఈ మానవహక్కుల ఉద్యమానికి పౌరహక్కుల, మానవహక్కుల ఉద్యమకారులంతా తోడై వస్తారు. అధికార పార్టీలో ఉన్నవారి దగ్గర్నుంచి అన్ని పార్టీల్లో ఉన్న బీసీలంతా ఒక్కటి కావాలి. ఇప్పటిదాకా మనం అన్ని పార్టీల జెండాలను మోశాం.మన బలం, మన మద్దతు లేకుండా ఏ ప్రధాని, ఏ ముఖ్యమంత్రి, ఏ స్థానిక సంస్థల పదవైనా చేపట్టలేరు. బీసీలు లేకుండా దేశంలో ఏ ఉద్యమమైనా, ఏ పోరాటాలైనా ముందుకుసాగవు. ఇప్పటి దాకా అన్ని ఉద్యమాలకు, అన్ని రాజకీయ పార్టీలకు, అధికారంలో ఉన్న వారి దగ్గర్నుంచి అన్నలు ట్రిగ్గర్ నొక్కే వేళ్ల వరకు అన్నింటిలో మనమే ముందుండి, అన్ని పోరాటాలకు మన గొంతుకలనిచ్చి గర్జించాం. ఇప్పుడు మన కోసం, కులగణన కోసం, మనహక్కుల కోసం గొంతెత్తి భాస్వరాలమై భగ్గుమందాం.ఇప్పటిదాకా అందరికీ జైకొట్టినం. ఇకపై మన అస్తిత్వ సామాజిక ఉద్యమానికి జైకొట్టి కదులుదాం. సై కొట్టి సాగుదాం. ఎన్నెన్నో తిరుగుబాట్లకు పురుడుపోసిన మనం, మన కోసం, మనం తిరుగుబాటు జనజాతరలను చేద్దాం. మన ఉద్యమ వ్యూహరచనను మనమే రచించుకుందాం. కులగణన చేయకుండా పక్కనపెట్టిన కుట్ర రాజకీయాలను చేధించాలి. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో మహాత్మా జ్యోతిబా ఫూలే విగ్రహాన్ని నెలకొల్పాలి. బీసీల హక్కుల కోసం మనకు మనంగా సమీకృతమవుతున్న సందర్భంలో 'యునైటెడ్ ఫూలే ఫ్రంట్' అవిర్భావాన్ని ఆహ్వానిస్తున్నా.అనేక దశాబ్దాలుగా బీసీ హక్కుల కోసం ఉద్యమిస్తున్న అక్కలు, అన్నలు ఎందరెందరో ఉన్నారు. బీసీల జీవితాలు బాగుపడాలని బహుజన తాత్త్వికతతో నిలబడ్డ యోధులు, పోరాడి అసువులుబాసిన వాళ్లు, బీసీల హక్కుల కోసమే తపిస్తూ జీవితాలను అంకితం చేసి పనిచేస్తున్న వాళ్లెందరో ఉన్నారు. వాళ్లందరికీ పాదాభివందనాలు. బీసీలుగా మనందరం కలిసి కులగణన కోసం కలబడే సమయం ఆసన్నమైంది. మనల్ని విడదీయాలని కుట్రలు చేసే శక్తుల్ని ఒక కంట కనిపెడుతూ సామూహిక స్వరంగా ముందుకు సాగాలి. రాష్ట్రంలో ఎవరికి వాళ్లుగా ఉన్న మన బీసీ సంఘాలన్నీ ఒక్కటై నిలిస్తే మనకంటే శక్తిమంతమైన సంఘం మరొకటి ఉండదు. పోలీసుల దగ్గర్నుంచి ఐటీ సెక్టార్ వరకు, రాష్ట్ర సచివాలయం దగ్గర్నుంచి స్థానిక సంస్థల వరకు, పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల దగ్గర్నుంచి సింగరేణి బొగ్గును మండించే గని కార్మికుల వరకు పనిచేసే శక్తులలో సగానికి పైగా బీసీలేనని మరువకండి. సంపద పంచే చేతులు మనవే. వాటిని పొందాల్సింది మనమే.రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా బీసీలు, బీసీ జనగణన గురించి రాజకీయ పార్టీలు గొంతెత్తి మాట్లాడతాయి. కానీ, అమలులో వాటికి చిత్తశుద్ధి ఎంత ఉందో చూడాలి. అదేందో గానీ, ఎన్నికలప్పుడే బీసీలు గుర్తుకువస్తారు. మ్యానిఫెస్టోల్లో గాంభీర్యంగా బీసీలకు వరాలు ప్రకటిస్తారు. బీసీలపై డిక్లరేషన్‌లు తెస్తారు. అది కామారెడ్డి, నాగపూర్ కాంగ్రెస్ డిక్లరేషన్ కావచ్చు, 2019 బీజేపీ ఎన్నికల మ్యానిఫెస్టో కావచ్చు. కాకా కాలేల్కర్ కమిషన్ వేసి ఆ నివేదికను బుట్టదాఖలు చేసిన నెహ్రూ దగ్గర్నుంచి నేటి ప్రధాని నరేంద్రమోదీ వరకు బీసీ జనగణన కోసం చేసిందేమీ లేదు.బీసీల మొగ్గ ఎటువైపు ఉంటే అటువైపే ఎన్నికల్లో విజయం ఉంటుంది. ఈ లెక్కలు రాజకీయ పార్టీలకు బాగా తెలుసు. అందుకే, ఎన్నికల ముందు బీసీల అభ్యున్నతే తమ ధ్యేయమని ఊదరగొడతాయి. బీహార్‌లో నితీశ్ ప్రభుత్వం ఉదంతమే దీనికి ఉదాహరణ. నితీశ్ సర్కార్ జనగణన చేస్తే.. కొంతమంది కోర్టులను ఆశ్రయించి దాన్ని అమలవకుండా అడ్డుతగిలారు. దీంతో 'మేం బీసీ జనగణన చేశాం. కానీ, ఆ విషయం కోర్టుల పరిధిలో ఉన్నది. తీర్పు వచ్చాక పరిశీలిద్దాం' అని నితీశ్‌కుమార్ తప్పించుకున్నారు. చిత్తశుద్ధి ఉంటే కేంద్రమే బీసీ జనగణనకు సిద్ధం కావాలి.బీసీల హక్కుల కోసం తమ జీవితాలను అంకితం చేసిన ఆర్.కృష్ణయ్య, ప్రొ.తిరుమలి, ప్రొ.సింహాద్రి, ప్రొ.మురళీమనోహర్ జోషి, జాజుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు చేస్తున్న ఉద్యమాలు, విజ్ఞప్తులను ప్రభుత్వాలు వింటున్నట్టు నటిస్తాయి కాని వాళ్ల ప్రశ్నలకు సమాధానాలు వెతకరు. బీసీల హక్కులు ఎందుకో ఈ దేశంలో ప్రగతిశీలవాదులకు మానవహక్కుల్లా, పౌరహక్కుల్లా కనిపించవు.బీసీల జనగణన జరిగితే దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోతుంది. పార్లమెంట్, అసెంబ్లీల నుంచి స్థానిక సంస్థల వరకు అన్నింటిలో సగానికిపైగా బీసీలే ఉంటారు. అలా జరగకూడదనే నామినేటెడ్ పదవులను ఎరగా వేసి పబ్బం గడుపుకొంటున్నాయి. బీసీల కులగణన చేస్తామని, జనాభా ఆధారంగా రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని అన్ని పార్టీలు ఏకగ్రీవ తీర్మానాలు చేసి బీసీల పట్ల తమకున్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి.

# నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ జిల్లా కమిటీ లో మండల వాసికి చోటు

**– జిల్లా సలహా కమిటీ సభ్యుడిగా దావులూరి అజయ్**



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ జిల్లా సలహా కమిటీ సభ్యుడిగా రామన్నపేట కు చెందిన దావులూరి అజయ్ నియమితులయ్యారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను సంబంధిత కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది ఈ సందర్భంగా దావనూరు అజయ్ మాట్లాడుతూ జిల్లాలో యువత అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహిస్తానని తెలిపారు.

# న్యూ క్రియేషన్ స్కూల్ లో వార్షికోత్సవ వేడుకలు...

**పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ....!!!**





**జనగామ , అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా చంపక్ హిల్స్ ఆవరణలో ఉన్న న్యూ క్రియేషన్ ప్రోగ్రాం స్కూల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఎమ్మెల్యే పల్లాకు ఘనంగా విద్యార్థులతో కలిసి పాఠశాల యాజమాన్యం స్వాగతం పలికారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసినంతరం మాట్లాడుతూ...

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...: ఈ పాఠశాల లో చదువుకోవడానికి మంచి వాతావరణం ఏర్పాటు చేశారు..అద్భుతమైన మంచి విద్యా భోదనతో పనిచేస్తున్న విద్యా సంస్థ ఉండడం చాలా సంతోషం..ఈ స్థలంలో చదువుకునే విద్యార్థులు మంచి ఉన్నత భోదన ను స్వీకస్తారు..మా విద్యా సంస్థ ల్లో కూడా మంచి భోదన అందించేందుకు వారి సేవలను ఉపయోగించుకుంటాం. విద్యార్థులకు జనగామ జిల్లాలోని చంపకేల్స్ ప్రాంతం ఎంతో ఆహ్లాదకరంగా ప్రశాంతంగా ఆరోగ్యవంతంగా ఉంటుంది పిల్లలకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో దోహదపడతాయని ఇక్కడి వాతావరణంలో పిల్లలకు పచ్చని చెట్లు, గుట్టలు, ఎంతో ఆనందాన్ని నింపుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ బిక్షపతి, పసుల ఏబేలు, కొమ్ము రాజు, జనగామ సోషల్ మీడియా ఇన్చార్జి రాజు, ఓయూ జెఎసి కోపన్వీనర్ మబ్బు కరుణాకర్, పట్టణ అధ్యక్షులు సురేష్ రెడ్డి, ఎల్ల స్వామి ,రవి, చైర్మన్ చలమయిరెడ్డి, ప్రిన్సిపాల్ కిరణ్మయి, డైరెక్టర్లు ఆరో శ్రీ, సీత, లక్ష్మణాచార్య, ఉపాధ్యాయులు వాణిశ్రీ, దేవలక్ష్మి , రేజుల, ఏవో చంద్రశేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ఎడ్ల మహేందర్ రెడ్డి



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన నకిరేకంటి (బర్ల )ఈశ్వరమ్మ(75) వయోభారంతో మరణించారు, వారి కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్,జిల్లా నాయకులు ఎడ్ల మహేందర్ రెడ్డి తరఫున వారి తండ్రి ఎడ్ల సుదర్శన్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పదవిలో ఉన్నా లేకున్నా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ఎడ్ల మహేందర్ రెడ్డి సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్రె రమేష్,నకిరేకంటి ఎల్లయ్య,ఎడ్ల మల్లారెడ్డి, బాలనరసింహ, మాధవరెడ్డి, లింగస్వామి,నరసింహ పాల్గొన్నారు.

# భోగ చిరంజీవి కి నెలకి సరిపడే మెడిసిన్ అందజేత

**– మెడిసిన్ ఇప్పించిన మానవత్వం చాటుకున్న కునూరు సాయి కుమార్ గౌడ్**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మండలంలోని బోగారం గ్రామంలోని భోగ చిరంజీవి అనారోగ్యంతో బాధపడుతుండగా, ప్రముఖ వ్యాపారవేత్త, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కూనూరు సాయికుమార్ గౌడ్ వారిని పరామర్శించి, వారికి నెల రోజులకు సరిపడే మెడిసిన్ (మందులు) వారి కుటుంబానికి అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్, మండల నాయకులు కూనూరు రాజు, కూనూరు బక్కులు, బిఎన్ యాదవ్, ఎస్.కె మోహిన్, రాపోలు నాగరాజు, అంతటి సంపత్, తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి నిషేధంకై పోలీస్ యంత్రాంగం స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి

**మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను అరికట్టాలి.**

**ఆకతాయిలా ఆగడాలపై ప్రత్యేక ధృష్టి పెట్టాలి**

**ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి.**

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**



నల్లగొండ జిల్లాలోని గంజాయి లాంటి మత్తు పదార్థాలు సేవిస్తున్న "ఆకతాయిల ఆగడాల" పై సమగ్రమైన విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడగు ప్రభావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఐద్వా (అఖిల భారత ప్రజతంత్రమహిళా సంఘం) ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా ఎస్పీ చంధనా దీప్తిని కలిసి జిల్లాలో రోజురోజుకు మితిమీరిపోతున్న గంజాయి ఆకతాయిల ఆగడాలపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కేంద్రంలో గంజాయి, డ్రగ్స్ ప్రభావంకు యువత రోజు రోజుకు విపరీతంగా బానిసలు అవుతున్నారన్నారు..ఆకతాయిలు మత్తు పదార్థాల వ్యసనాలకు లోనై పార్కులను,రైల్వే స్టేషన్,పానగల్ చెరువు, బైపాస్ రోడ్డు,పట్టణ సరిహద్దు ప్రాంతాలలోని ప్రేమ జంటలను,యువ స్త్రీలను టార్గెట్ గా చేసుకొని మాటువేసి దాడులు చేస్తూ బెదిరిస్తూ డబ్బులు, స్త్రీల పై ఉన్న బంగారమే టార్గెట్ గా అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. తలొగ్గని అబ్బాయిల,అమ్మాయిల మొబైల్ ఫోన్ లు లాక్కొని,వీడియోలు తీస్తూ బలత్కారంతో సెక్సువల్ గా అనుభవిస్తున్నారని ఇంతటి దుర్మార్గాలకు ఒడిగడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నంద్యాల నరసింహారెడ్డి కాలనీలో నల్లగొండ టూ టౌన్ పోలీసులు ఆధీనంలోకి తీసుకున్న యువకులను పరిశీలిస్తే గంజాయి డ్రగ్స్ కు బానిసలై ఇలాంటి దురాగతాలకు పాల్పడుతున్నారు అనేది స్పష్టం అవుతుందన్నారు. గతంలోనూ నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం,గోపాలాయపల్లి వేణుగోపాలస్వామి గుట్ట పరిధిలో ఇలాంటి ఘటనలు జరిగాయన్నారు. జన సందర్శన తక్కువగా ఉన్న ప్రాంతాలను ఎంచుకొని ప్రేమ జంటలనే లక్ష్యంగా పెట్టుకొని ఈజీ మనీ కి అలవాటు పడి సైకో ల్లాగా తయారై ఎంతటి దారుణాలకైనా ఒడిగడుతున్నారన్నారు ఇలాంటి ఘటనలకు ప్రధాన కారణం గంజాయి లాంటి మత్తు పదార్థాలేనని ఐద్వా భావిస్తుంది. మహిళలనే టార్గెట్ గా పెట్టుకొని వికృత చేష్టలకు పాల్పడుతున్న ఆకతాయిలపై కఠినమైన చట్టాలను నమోదు చేసి త్వరతగతిన శిక్ష పడేలా చొరవ చూపాలని జిల్లా ఎస్పీ ని కోరారు. నల్లగొండ జిల్లాలో గంజాయి నిషేధంపై స్పెషల్ డ్రైవ్ చేపట్టి గంజాయి లాంటి మత్తు పదార్థాల మూలాలను చేధించి మహిళల హక్కులను పరిరక్షించాలని జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీని కలిసిన వారిలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మీ,ఐద్వా పాల్గొన్నారు.

# వరంగల్ మహా నగర సర్వతోముఖాభివృద్దే ధ్యేయం:

**రాష్ట్ర అటవి, దేవాదాయ,పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ**

**వరంగల్, అక్షిత బ్యూరో:**





వరంగల్ మహా నగర సర్వతోముఖాభివృద్దే ధ్యేయంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేస్తామని రాష్ట్ర అటవీ దేవాదాయ,పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ అన్నారు. శనివారం హన్మకొండ లోని కుడా కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ నగరంలోవరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు లతో కలసిజిడబ్ల్యూ ఎంసీ, కుడా, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ద్వారా నగర సమగ్ర అభివృద్ధికి, ముంపు నివారణకు పలు పథకాల క్రింద చేపట్టిన, చేపట్టబోయే అభివృద్ధి పనులపై నియోజకవర్గాల వారిగా కులంకుషంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ అభివృద్ధి కి రూ.10 కోట్లు కేటాయించిందని, సంబంధించిన నియోజకవర్గాల శాసనసభ్యుల సమన్వయంతో అవసరమైన అత్యవసర పనులు చేపట్టడానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. జిడబ్ల్యు ఎం సి ద్వారా సాధారణ నిధులు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ స్మార్ట్ సిటీ మిషన్ కింద 15వ ఫైనాన్స్ తదితర పథకాల కింద నియోజకవర్గాల వారిగా చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి ఈ సందర్భంగా సమీక్షించారు. కొనసాగుతున్న పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని ఇంకను పనులను టెండర్ ప్రక్రియ పూర్తి చేసి త్వరగా చాలు అన్నారు. ఆయా అభివృద్ధి పనులను సంబంధిత నియోజకవర్గాల శాసనసభ్యుల సమన్వయంతో చేపట్టాలని సందర్భంగా మంత్రి కోరారు. స్మార్ట్ సిటీ కింద భద్రకాళి ఇబ్బంది అభివృద్ధి పనులు వడ్డేపల్లి అభివృద్ధి పనులను, నియోజకవర్గానికి ఒకటి చెప్పున 4 స్టేడియాల ఏర్పాటు, రంగ సముద్రం బండ్ సుందరీకరణ అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులపై మంత్రి సమీక్షిస్తూ వరంగల్ ఆర్టీవో ఆఫీస్ ఖమ్మం రోడ్డు నుండి ఆరేపల్లి వరకు 13 కిలోమీటర్ల ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని దీనికి సంబంధించిన భూ సేకరణ త్వరితంగా చేపట్టి ఐ ఆర్ ఆర్ పనులు పూర్తి చేయాలన్నారు. రూ.75 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులకు టెండర్ పూర్తయినందున, అదేవిధంగా భద్రకాళి మాడా విధుల పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయినందున పనులను ప్రారంభించాలని తెలిపారు. కాళోజి కళాక్షేత్రం పనులు దాదాపు 80% పూర్తయినాయని మిగిలిన ఫినిషింగ్ వర్క్ పూర్తి చేయాలన్నారు. వచ్చే వేసవి దృష్ట్యా గ్రేటర్ వరంగల్ లో నీటి ఎద్దడి నివారణ కొరకు ముందస్తు పటిష్ట ప్రణాళికలు రచించాలన్నారు. అమృత్ పథకం కింద స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్న నేపథ్యంలో నగరంలోని 66 డివిజన్లోని అన్ని ఆవాసాలకు చివరి ఇంటివరకు అందాలని అన్నారు. నగరంలోని విలీన గ్రామాలతో పాటు ఖిలా వరంగల్లోని పలు ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉందని మంత్రి దృష్టికి తీసుకురాగా అధికారులు ఆయా ట్యాంకులకు నీరు చేరి అన్ని ఆవాసాలకు మంచినీరు సరఫరా ఆయ్యేలా గట్టి పర్యవేక్షణ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే వర్షాకాలంలో వరంగల్ మహానగరం ముంపు నివారణ నిమిత్తం చేపడుతున్న, చేపట్టాల్సిన,అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షించారు. టి యు ఎఫ్ ఐ డి సి కింద రూ .250 కోట్ల తో నగరంలోని ప్రధాన నాలాలకు రిటైనింగ్ వాల్ ఏర్పాటు, నాలాల విస్తరణ తదితర పనులను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. సమ్మయ్య నగర్ నుండి రెసిడెన్సి స్కూల్ వరకు రూ .12 కోట్ల 58 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న నాలా పనులు పురోగతిలో ఉన్నాయని,రూ. 22 కోట్ల అంచనా వ్యయంతో ప్రెసిడెన్సి స్కూల్ నుండి నయీమ్ నగర్ వరకు నిర్మించనున్న బ్రిడ్జి పనులు పురోగతిలో ఉన్నాయని, రూ.58 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న నయీమ్ నగర్ నుండి బొక్కల గడ్డ అక్కడి నుండి కాకతీయ కెనాల్ వరకు నాల పనులు కొనసాగుతున్న పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ముంపు నుండి నగరాన్ని శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అందులో భాగంగా నగరంలోని 36 కిలోమీటర్ల మేర ఉన్న నాళాలకు డి జి పి ఎస్ సర్వే చేయించాలని అదేవిధంగా రెవెన్యూ ఇరిగేషన్, బల్దియా అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి సంయుక్తంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. మహానగరంలోని కుంటలు చెరువులకు ఆక్రమణలకు గురి కాకుండా ఎఫ్ టి ఎల్ నిర్ణయించుటకు లైడాల్ సర్వే చేయించాలన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ గతం మాదిరిగా వచ్చే వర్షాకాలంలో ముంపునకు గురి కాకుండా ముందస్తు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు విలీన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, అధికంగా సిబ్బంది పెంచి పటిష్ట పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, పలు ప్రాంతాల్లో మిషన్ భగీరథ ద్వారా తాగునీటి అందడం లేదని నిరందేలా వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరద నివారణ చర్యల్లో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితంగా పూర్తి చేయాలని, కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులు పూర్తి చేయాలని, భద్రకాళి మాడ విధుల వెంటనే ప్రారంభించాలని నియోజకవర్గంలో పారిశుద్యం సక్రమంగా జరగాలన్నారు. ఈ సందర్భంగా విలేఖరులతో మంత్రి మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి ప్రపంచ ఆర్థిక సదస్సు లో భాగం గా స్విట్జర్లాండ్ లోని దావోస్ కు వెళ్లి రాష్ట్రానికి 44వేల కోట్ల పెట్టుబడులు తీసుకురావడం జరిగిందని, వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో ఎం ఎల్ ఏ లు అధికారుల సహకారం తో అభివృద్ధి చేస్తామని, టూరిజం డెవలప్మెంట్ నగరంగా రాబోయే రోజుల్లో ఒక సర్క్యూట్ నగరం గా తీర్చిదిద్దుతామని, అన్ని ప్రాంతాలకు టూరిజాన్ని విస్తరిస్తామని, 4 నియోజక వర్గాల్లో పరిధి ప్రాంతం లో స్టేడియం నిర్మాణం చేస్తాం,వరంగల్ లో బస్ స్టాండ్ నిర్మాణం, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, ప్రజలకు,విద్యార్థిని విద్యార్థులకు అవసరమయ్యే పనులు చేపట్టడానికి ఈ సమావేశం లో నిర్ణయాలు తీసుకున్నామని ఎం ఎల్ ఏ లు సూచించిన ప్రజలకు అవసరమైన పనులు వెంటనే చేపట్టాలని కలెక్టర్ లకు ఆదేశించారు. నగరం లో ఉన్న ప్రజల సమస్యల పరిష్కారం పై దృష్టి సారిస్తు ప్రదానం గా స్లం ఏరియాల్లో ఉన్న ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలైన డ్రైన్స్, విధి దీపాలు, అంతర్గత రోడ్లు,ఫ్లడ్ లైట్స్ ఏర్పాటుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని అన్నారు.

అమర వీరుల కుటుంబాలను గుర్తించాలని కలెక్టర్ లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని,వారికి ఇళ్ళ స్థలాలు అందజేయడానికి స్థలాలను గుర్తించాలని తెలియజేయడం జరిగిందని, ముఖ్యమంత్రి వారికి ఇళ్ళ స్థలాలు అందజేయడానికి సుముఖం గా ఉన్నారని,6 గ్యారెంటీ ల హామీ లను అమలుచేసే దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్ళే క్రమం లో స్థానిక అధికారులకు తగు సూచనలు చేయడం జరిగిందని, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాల సంబంధ సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని, కార్యక్రమాలను ఫౌండేషన్ చేయించి ముఖ్యమంత్రి తో ఇక్కడే ప్రారంభోత్సవాలు చేయించడానికి కృషి చేస్తామని, ఇటీవల ఇంద్రవెల్లి లో ఏవిధంగా ఒకే చోట ప్రారంభోత్సవాలు చేశామో అదే తీరుగా వరంగాల్లో చేసేలా చూస్తామని మంత్రి తెలిపారు. ఇట్టి సమావేశం లో హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు అశ్వినీ తానాజీ వాఖడే, రాధిక గుప్తాలతో పాటు బల్దియా ఎస్ ఈ లు ప్రవీణ్ చంద్ర,కృష్ణ రావు, సి ఎం హెచ్ ఓ డా.రాజేష్,సిటీ ప్లానర్ వెంకన్న, హన్మకొండ,వరంగల్ ఆర్డీవోలు రమేష్, వాసు చంద్ర, ఇరిగేషన్ ఎస్ ఈ సత్యనారాయణ,సంబంధిత శాఖల అధికారులు. తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో బాధపడుతున్న డిగ్రీ విద్యార్థికి ఆర్థిక సహాయం

**– అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కూనూరు సాయి కుమార్ గౌడ్**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

అనారోగ్యం తో బాధపడుతున్న రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి అంతటి ప్రశాంతి కి వారి స్వగ్రామం వలిగొండ మండలం, నాతాళ్ల గూడెం గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్ రూ.10000/- రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు బిఎన్ యాదవ్, ఎస్కే. మోహిన్, రాపోలు నాగరాజు, అంతటి సంపత్, రాంబాబు, సాయికుమార్, మణికంఠ, సంతోష్, బాలకృష్ణ, వేణు, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





# సీఎం రేవంత్ రెడ్డితో మేయర్ విజయలక్ష్మి భేటీ

**హైదరాబాద్,**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మేయర్ గద్వాల విజయలక్ష్మి శనివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ పరిధిలో అభివృద్ధి పనులు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సీఎంకు మేయర్ వినతి చేశారు. స్టాండింగ్ కమిటీ ఏర్పాటు, కౌన్సిల్ సమావేశం, బల్దియా ఆర్థిక పరిస్థితిపై రేవంత్‌తో చర్చించారు. కౌన్సిల్ సమావేశం నిర్వహించకపోవడంతో ఇప్పటికే పలువురు కార్పొరేటర్లు హైకోర్టుకు వెళ్ళినట్లు సీఎం దృష్టికి మేయర్ తీసుకెళ్లారు. కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించేలా జీహెచ్ఎంసీ కమిషనర్‌కు ఆదేశాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని మేయర్ విజయలక్ష్మి కోరారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# ఓర చూపులతో గిల్లుతున్న కీర్తి సురేష్..




# సంక్రాంతికి విశ్వంభర

మెగాస్టార్ చిరంజీవి శుక్రవారం తన తాజా చిత్రం 'విశ్వంభర' సెట్‌లోకి అడుగుపెట్టారు. సోషియో ఫాంటసీ అడ్వెంచర్ కథాంశంతో దర్శకుడు వశిష్ట తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. ఈ సినిమా కోసం చిరంజీవి ఫిజికల్‌గా ఫిట్‌గా తయారయ్యారు. ఇటీవల ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన జిమ్ వీడియో వైరల్‌గా మారింది. దాదాపు 13 భారీ సెట్స్ ద్వారా విశ్వంభర ప్రపంచాన్ని సృష్టించింది చిత్ర బృందం. చిరంజీవి కెరీర్‌లోనే అత్యధిక వ్యయంతో రూపొందిస్తున్న చిత్రమిదని, విజువల్స్ మరోస్థాయిలో ఉంటాయని అంటున్నారు. చిరంజీవి షూటింగ్‌లో జాయిన్ అవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని విడుదల చేసిన పోస్టర్ ఆకట్టుకునేలా ఉంది. కాగా ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా వచ్చే ఏడాది జనవరి 10న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ఛోటా కె నాయుడు, సంగీతం: యం. యం.కీరవాణి, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, రచన-దర్శకత్వం: వశిష్ట.

# నిజజీవితానికి దగ్గరగా ఉంటుంది

గత ఏడాది నవంబర్‌లో మెగా హీరో వరుణ్‌తేజ్‌తో వివాహబంధంలోకి అడుగుపెట్టింది లావణ్య త్రిపాఠి. ప్రస్తుతం ఈ దంపతులిద్దరూ ఎవరి కెరీర్‌లో వారు బిజీ అయిపోయారు. వరుణ్‌తేజ్ వంటి అర్థం చేసుకునే జీవిత భాగస్వామి దొరకడం అదృష్టమని, కెరీర్ విషయంలో కావాల్సినంత స్వేచ్ఛగా ఉన్నానని చెప్పింది లావణ్య త్రిపాఠి. ఆమె ప్రధాన పాత్రలో నటించిన వెబ్‌సిరీస్ 'మిస్ పర్ఫెక్ట్' శుక్రవారం నుంచి డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతున్నది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లావణ్య త్రిపాఠి మాట్లాడుతూ 'రొమాన్స్, కామెడీ కలబోసిన కథ ఇది.





# యానిమల్ సీక్వెల్ అప్పుడేనా?

'

యానిమల్' సీక్వెల్ 2025లోనే రానున్నదా?.. అంటే ఔననే సమాధానమే ఇస్తున్నది బాలీవుడ్ మూవీ బజార్. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన 'యానిమల్'పై ప్రేక్షకుల నుంచి విభిన్న స్పందన వచ్చింది. సినిమాలోని శృంగారం, క్రూరత్వంపై విమర్శకులు మండిపడ్డారు. ఈ నేపథ్యంలో 'యానిమల్'కు సీక్వెల్‌గా 'యానిమల్ పార్క్' పేరుతో మరో చిత్రం రాబోతున్నట్లు ఇప్పటికే చిత్రబృందం ప్రకటించిన విషయం విదితమే. అయితే, ఈ సీక్వెల్ నిర్మాణానికి సంబంధించిన తాజా వార్త ప్రేక్షకుల్లో ఆసక్తి రేపుతున్నది. ఈ ఫిబ్రవరిలోనే సీక్వెల్.. రచన దశకు వెళ్తుందని సందీప్‌రెడ్డి వంగా సన్నిహిత వర్గాలు చెబుతున్నారు. తాజా సమాచారం ప్రకారం.. 'యానిమల్ పార్క్' నిర్మాత భూషణ్ కుమార్ ప్రస్తుతం హీరో ప్రభాస్‌తో 'స్పిరిట్' చిత్రీకరణ పనులను కొద్ది నెలల్లో ప్రారంభించే పనుల్లో బిజీగా ఉన్నారు. ఈ కారణంగా డైరెక్టర్ సందీప్ ఇచ్చిన ప్లాట్‌లైన్ ఆధారంగా ప్రస్తుతానికి సమయం వృథా కాకుండా సీక్వెల్ స్క్రిప్ట్‌ను డెవలప్ చేసే పనిలో రైటింగ్ టీమ్ నిమగ్నం కానున్నది.

# గూఢచారి పాత్రలో అలియా

బాలీవుడ్ భామలు అలియా భట్, శార్వరీ వాఘ్ త్వరలో ఓ సినిమాలో కలిసి నటించనున్నారు. ఓ సీనియర్ తార వర్ధమాన నటితో కలిసి తెర పంచుకోనుండడం ఈ సినిమా ఎలా ఉంటుందోననే విషయమై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొన్నది. మహిళా ప్రధాన నేపథ్యమున్న ఈ ప్రాజెక్ట్‌ను యష్‌రాజ్ ఫిలిమ్స్ (వైఆర్ఎఫ్) సంస్థ నిర్మిస్తున్నది. 'ది రైల్వే మెన్' వెబ్ సిరీస్‌తో డైరెక్టర్‌గా అరగేట్రం చేసిన శివ్ రావైల్ దర్శకత్వం వహించనున్నారు. ఈ ఏడాదే ప్రొడక్షన్ ప్రారంభం కానున్న ఈ చిత్రంలో ముద్దుగుమ్మలిద్దరూ సూపర్ ఏజెంట్లుగా కనిపించనున్నారు. చేపట్టిన ప్రాజెక్టులను తనదైన పనితీరుతో రూపొందించడం ద్వారా ఈతరం నాడి తెలిసిన డైరెక్టర్‌గా సినీజనాలు చెప్పుకొంటున్న శివ్ రావైల్ మహిళా నేతృత్వంలో వస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను సైతం అద్భుతంగా మలుస్తాడని చర్చ నడుస్తున్నది.





# ప్రేమ ఒక ఉత్సవంలా..

రాజ్‌తరుణ్, మాల్వి మల్హోత్రా జంటగా నటిస్తున్న చిత్రం 'తిరగబడరసామీ'. ఎ.ఎస్.రవికుమార్ చౌదరి దర్శకుడు. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై మల్కాపురం శివకుమార్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయింది. ఫిబ్రవరిలో 23న విడుదల చేయబోతున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి సెలబ్రేషన్ సాంగ్‌ను విడుదల చేశారు. బేబీ స్వరపరచిన ఈ పాటను లిప్సికా భాష్యం, అదితి బావరాజు, చైతు సత్సంగి ఆలపించారు. సుద్దాల అశోక్‌తేజ ఈ గీతాన్ని రచించారు.

# ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలి-జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు



ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో నేలకొండపల్లి మండలంలోని ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆధ్వర్యంలో నేలకొండపల్లి లోని సదాశివపురంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఖమ్మం జిల్లా ఇన్చార్జి లంక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ పార్లమెంటు సమావేశంలో వర్గీకరణ చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ముస్లిం సోదరులకు ఎంపీ ఎమ్మెల్సీ ఇంకా ఉన్నత పదవులు జనభా ప్రతిపాదగా ప్రకారంగా ఏబిసిడి రిజర్వేషన్ ప్రకారంగా ప్రతి కులాలవారీగా రిజర్వేషన్ ప్రకారంగా ఎవరి తమాషా ప్రకారం వాళ్లకి కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి మేళ్లచెరువు నాగేశ్వరావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయాలని మా జీవిత ఆశయం వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తారు.ఈ కార్యక్రమంలో చిర్ర ప్రసాద్ మేళ్లచెరువు సైదులు సీనియర్ నాయకులు శ్రీను బాలస్వామి ఆనందరావు సుధాకర్ ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ పార్లమెంట్ టికెట్ కు దరకస్తూ చేసుకున్న కోట్నాక తిరుపతి



అదిలాబాద్ బ్యూరో అక్షిత:-

కాంగ్రెస్ పార్టీ తరపున లోక సభా ఎన్నికల బరిలో కాంగ్రెస్ కోట్నాక తిరుపతి ఏఐసీసీ నేషనల్ కోర్డినేటర్ ఆదివాసీ విభాగంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నారు. ఈ మెరుకు శనివారం హైదరాబాదులోని గాంధీభవన్ లో ఎంపీ టికెట్ కేటాయించాలని దరఖాస్తు అందించారు అనంతరం ఆయన మాట్లాడుతు. ఇప్పటికే రాష్ట్రంలో వివిధ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టనని గుర్తు చేశారు. ఎంపీ టికెట్ కేటాయిస్తే అదిలాబాద్ ప్రజలకు ఎల్లవేళ అందుబాటులో ఉంటూ సేవాలందిస్తారని తెలిపారు. పార్టీ అధిష్టానం తనకు ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు.

# పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా దిమ్మె కూల్చిన గుర్తు తెలియని దుండగులు

### స్థానికుల ఫిర్యాదుతో గ్రామానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్న ఎస్ ఐ వెంకట్ రెడ్డి

గరిడేపల్లి అక్షిత న్యూస్.

గరిడేపల్లి మండలంలోని కొత్తగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రోజు రాత్రి సమయంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలోకి ప్రవేశించి కార్యాలయం ఎదుట ఉన్న జాతీయ జెండా ఆవిష్కరణ దిమ్మను పగులగొట్టారు.స్థానిక గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ కార్యాలయంలోకి వెళ్లి చూడగా ఇట్టి విషయం శనివారం రోజు ఉదయం వెలుగులోకి వచ్చింది ఇట్టి విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శి గూగులోతు గోపి నాయక్ గరిడేపల్లి మండల పోలీసుస్టేషన్ హౌజ్ అధికారి పోసిరెడ్డి వెంకటరెడ్డి కి సమాచారం అందించారు.ఇట్టి సమాచారం అందుకున్న గరిడేపల్లి పోలీసులు వెంటనే కొత్తగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ జరిగిన జాతీయ జెండా దిమ్మె కూల్చిన సంఘటనకు సంబంధించిన వివరాల గురించి ఆరా తీస్తున్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం గ్రామ ప్రజలు యువకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉన్న జాతీయ జెండా దిమ్మె కూల్చిన వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సై పోసిరెడ్డి వెంకటరెడ్డి ని కోరారు.తదుపరి ఎస్ ఐ పోసిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...ఇట్టి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా దిమ్మె కూల్చిన వారిని గుర్తించేందుకు వీలుగా ప్రత్యేక శ్రద్ధ చూపుతామని అట్టి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మంగళగిరి నాగరాజు, పిఎసిఎస్ డైరెక్టర్ మంగళగిరి క్రిష్ణ, పిఎసిఎస్ డైరెక్టర్ మాజీ డైరెక్టర్ దొంతిరెడ్డి బిక్షామరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నకిరేకంటి యాదగిరి, మంగళగిరి శ్రీనివాస్, రెడ్డబోయిన నాగరాజు యాదవ్, నకిరేకంటి గోపి, మంగళగిరి క్రిష్ణ, మంగళగిరి బాలక్రిష్ణ, నకిరేకంటి అంజయ్య కొత్తగూడెం గ్రామ ప్రజలు యువకులు యువజన నాయకుడు నకిరేకంటి సతీష్, గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# తండ్రి జ్ఞాపకార్థం..... విద్యార్థులకు చేయూత....

### - ముగ్గురు కూతుళ్ళ ఉదారత....
### - విద్యార్థులకు ఉచితంగా విద్యా సామాగ్రి అందజేత...

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దామెర లక్ష్మయ్య గతంలో అనారోగ్య కారణాలతో మరణించారు. తండ్రి జ్ఞాపకార్థంగా ముగ్గురు కూతుళ్లు కలిసి ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం కేశవరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాసామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం కేశవరావు మాట్లాడుతూ... రూ. 12 వేల విలువ గల పరీక్ష ప్యాడ్స్, పెన్నులు తదితర విద్యా సామాగ్రిని తమ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి దశ నుండి, ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి, ఉండాలని విద్యార్థులందరూ చక్కగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని, జీవితంలో అందరూ సేవాభావం కలిగి ఉండాలన్నారు. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని చదువు చాలా గొప్పదని దానికి కులం, మతం, జాతి అనే తేడాలు ఉండవని విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ. సత్తిరెడ్డి, దాతలు స్వప్న - సుధాకర్, కల్పన-వెంకటేష్, మాధవి-అనిల్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక అధికారులు బాధ్యతగా పని చేయాలి






నల్గొండ, అక్షిత ప్రతినిధి :

సర్పంచుల స్థానంలో గ్రామ పంచాయతీలకు నియమించబడిన ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు లేకుండా పూర్తి బాధ్యతతో పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ( సీతక్క )కోరారు. శనివారం ఆమె పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ హనుమంతరావుతో కలిసి ములుగు జిల్లా నుండి హాజరయ్యారు. ఇకపై గ్రామపంచాయతీలను సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రత్యేక అధికారులపై ఉందని, ముఖ్యంగా రానున్న వేసవిలో తాగునీటికి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రత్యేక అధికారులు పని విషయంలో ఎక్కడ తగ్గొద్దన్నారు. ఈనెల 7 నుండి 15 వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ డ్రైవ్ లో గ్రామంలో శానిటేషన్ తో పాటు, తాగునీరు, మౌలిక సదుపాయాలు, ఉపాధి హామీ తదితర కార్యక్రమాల పరిశీలన,సమస్యలతో పాటు, 15 న గ్రామ ప్రజలు,మహిళా సంఘాలు, యువకులతో సమావేశం ఏర్పాటు చేసి సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగించాలని కోరారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాల బారిన పడకుండా అవగాహన కల్పించాలన్నారు. అలాగే మహిళా సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి ఆదాయం వచ్చే మార్గాలను గుర్తించి వారు అభివృద్ధి అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ కార్యక్రమంలో బాగా పనిచేసిన వారిని గుర్తించి జిల్లా కలెక్టర్ ద్వారా సన్మానించాలని అన్నారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను వేగవంతం చేయాలని చెప్పారు. గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన గ్రామాలలో అందుబాటులో ఉండాలని ఆమె కోరారు. హైదరాబాద్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లు ప్రత్యేక అధికారులకు వెంటనే ఒకరోజు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని, గ్రామాలలో పారిశుధ్యం, తాగునీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ప్రత్యేక అధికారులందరూ గ్రామపంచాయతీ చట్టాన్ని పూర్తిగా అవగాహన చేసుకోవాలని ,ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగునీటి కనెక్షన్ ఉన్నది లేనిది సర్వే చేసి తెలుసుకోవాలని, జిల్లా కలెక్టర్ సైతం గ్రామాలను సందర్శించినప్పుడు పారిశుధ్యం ,తాగునీటిపై దృష్టి సారించాలని చెప్పారు. గ్రామాలలో నర్సరీలతో పాటు, సెగ్రిగేషన్ షెడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు సరిగా నిర్వహిస్తున్నది లేనిది చూసుకోవాలని, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు గ్రామంలో వీటన్నిటిపై సమీక్షించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పనులతో పాటు, పనిచేసే చోట సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ నెల 7 నుండి 15 వరకు ప్రత్యేక పారిశుద్ధ డ్రైవ్ ను చేపట్టాలని ,వేసవిలో తాగునీటికి ఎక్కడ ఇబ్బంది కలగకుండా మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, రానున్న రెండు, మూడు నెలలు గ్రామపంచాయతీలపైనే ఎక్కువ దృష్టి సారించాలని, తాగునీటి వనరులన్నీ క్లోరిషన్ చేయాలని తెలిపారు. ఎక్కడైనా పైప్ లైన్లకు చిన్న చిన్న రిపేర్లు ఉంటే చేపట్టాలని ఆదేశించారు .ప్రతి ఇంటి ద్వారా చెత్త సేకరణ తో పాటు, ప్రతి గ్రామపంచాయతీని ప్లాస్టిక్ రహిత గ్రామపంచాయతీగా చేసే విషయంపై చర్యలు తీసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టించే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రత్యేకత పారిశుద్ధ్య డ్రైవ్ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి భాగస్వామ్యం చేయాలని అన్నారు.జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఈనెల 7 నుండి 15 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు . ఈ వీడియో కాన్ఫరెన్స్ లోజెడ్పి సి. ఈ. ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి,,డి.అర్.డి. ఓ . కాళింది ని ,మిషన్ భగీరథ ఎస్ . ఈ.వెంకటేశ్వర్లు,,పంచాయతీ రాజ్ .ఎస్.ఈ. తిరుపతయ్య, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# పద్మశ్రీ పురస్కారంకు ఎన్నికైన కూరెళ్ల కు సన్మానం

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన ప్రముఖ కవి కూరేళ్ల విఠలా చార్య కు ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు కేటాయించడం పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బి.ఆర్.ఎస్.ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక బుర్ర శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు..శనివారం నాడు ఈ మేరకు వెల్లంకి గ్రామంలో ఆ సమితి ఆధ్వర్యంలో విఠలా చార్య కి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విటలాచార్య చిన్నతనం నుంచే సేవ కార్యక్రమాలు చేసే గుణాత్మక నిర్ణయాలు తీసుకొని ప్రజలకు , విద్యార్థులకు, యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఆయన సేవలను కొనియాడారు.. రాష్ట్ర చరిత్రలోనే వెల్లంకి గ్రామంలో అతి పెద్ద గ్రంథాలయాన్ని నిర్మించి దేశంలో ఆ గ్రామాన్ని పేరు పొందేలా కృషి చేయడం అభినందనీయమని అన్నారు..భవిష్యత్ విటలా చార్య మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు కలిమెల నర్సింహ్మా, బుంగ యాదయ్య మాజీ ఎంపీటీసీ కూరేళ్ల నర్సింహ్మా చారి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీమాన్ శ్రీ కాసం అంజయ్య పుట్టినరోజు వేడుకలు...



జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ లయన్స్ క్లబ్ పితామహులు,గురు వర్యులు,శ్రీమాన్ శ్రీ కాసం అంజయ్య గారి 81వ పుట్టిన రోజు పుట్టినరోజు వేడుకలను లయన్స్ జనగామ సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ పుట్టిన రోజు సందర్భంగా వారు చంపక్ హిల్స్ నందు నిత్యం జరిగే నిత్య ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమానికి దాతగా వ్యవహరించారు. ఆ తదుపరి వారి ఇంటి నందు జనగామ లోని వివిధ లయన్స్ క్లబ్ సభ్యులు అందరి సమక్షంలో వారి పుట్టిన రోజు కేక్ కట్ చేసి వారికి ఒక పూల చెట్టును బహుమతిగా ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. పుట్టిన రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ నందు జోన్ చైర్మన్ జైన రమేష్ 9 మంది నూతన సభ్యులను చేర్పించడం జరిగింది. ఈ సభ్యులలో శేశత్వం ఆనంద్,మహంకాళి శివ నారాయణ,కసాబు రాజేష్,మహేశ్వరం బద్రినాథ్,దోర్నాల రమేష్, మద్ది రవి కిరణ్ రెడ్డి,పల్లా తిరుపతి రెడ్డి, నిడిగొండ శ్రీధర్,బొనగిరి మల్లికార్జున్ గారలను చేర్పించడం జరిగింది .వారికి ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ క్లబ్ నందుకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ శ్రీ కన్నా పరశురాములు,జోన్ చైర్మన్ జైన రమేష్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ మాచర్ల బిక్షపతి,జిల్లా మార్కెటింగ్ చైర్మన్ కృష్ణ జీవన్ బజాజ్,జిల్లా లియో చైర్మన్ గంగిశెట్టి ప్రమోద్,లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ పెద్దలు శ్రీ పజ్జూరి గోపయ్య, పజ్జూరి జయహరి, టి. వెంకట నారాయణ,తీరుపల్లి కృష్ణా రెడ్డి,మర్యాల అశోక్,కశాబు రాజేష్,ఆదుర్తి శ్రీనివాస్ రావు,ఆబాధ్ క్లబ్ అధ్యక్షులు శ్రీబాశ్యం రఘు,పులగం సురేష్,శివ రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# కారు అద్దాలు పగలగొట్టి రెండు లక్షల రూపాయలు దోచుకెళ్లిన దొంగలు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

దొంగలు మిర్యాలగూడ పోలీసులకు సవాలు విసురుతున్నారా అన్నట్లుగా ఉంది.... శనివారం కారు అద్దాలు పగలగొట్టి 2 లక్షలు ఎత్తుకెళ్లిన సంఘటన.... ఇదే తరహా దొంగతనం కేసులో కొద్దిరోజుల క్రితమే వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు..... నాలుగు రోజులు గడవకముందే తిరిగి అదే తరహాలో దొంగతనం జరిగిన తీరు..మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్ర గూడెంలో జరిగింది. టూ టౌన్ పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన గౌరు శ్రీనివాస్ వేములపల్లి మండల కేంద్రంలోని ఎస్ బి ఐ బ్యాంకులో రూ 2 లక్షలు డ్రా చేసుకున్నాడు.డబ్బులను కారులో పెట్టుకొని మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్ర గూడెంలో నిలిపి తన స్నేహితుడి ఇంటికి వెళ్లారు.గుర్తుతెలియని దుండగులు డ్రైవర్ వైపు గల అద్దాన్ని పగలగొట్టి కారులోని నగదును ఎత్తుకెళ్లారు.ఐదు నిమిషాల్లో కారు వద్దకు చేరుకున్న బాధితులు చోరీ జరిగిన విషయం గమనించి టూ టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చోరీ జరిగిన తీరును పరిశీలించారు. ఉన్నతాధికారులకు సమాచారం అందజేయడంతో నల్గొండ నుంచి క్లూస్ టీం వచ్చి ఆధారాలు సేకరించారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని సిఐ నరసింహారావు తెలిపారు. సమీపంలోని సీసీ పుటేజీలను పరిశీలించి విచారణ చేపట్టినట్లు సిఐ తెలిపారు. కాగా ఆరు నెలల క్రితం ఇదే తరహాలో దామరచర్ల మండల కేంద్రానికి చెందిన కొందరు తమ భూమిని విక్రయించి రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుండి సుమారు 5 లక్షలతో తమ కారులో బయలుదేరి వెళ్లి దామరచర్ల గ్రామ సమీపంలోని ఓ రెస్టారెంట్లో భోజనానికి వెళ్లిన సమయంలో ఒంగోలుకు చెందిన ముఠా ఓరి నీ వెంబడించి కారు అద్దాలు పగలగొట్టి నగదు అపహరించుకుపోగా, యాదృచ్ఛికంగా నాలుగు రోజుల క్రితం వాహన తనిఖీలలో ఆ ముఠాలోని సభ్యుడు ఒకరు బైకును దొంగలించుకుని వెళుతూ పట్టుబడ్డాడు. అతని పోలీసులు రిమాండ్కు తరలించారు. నాలుగు రోజుల వ్యవధిలోనే తిరిగి అలాంటి ఘటన మిర్యాలగూడలో చోటు చేసుకోవడం గమనార్హం.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి...



వార్త 8లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 4 ఫిబ్రవరి 2024 | పేజీలు : 8


## నాణ్యత ప్రమాణాలు పాటించాలి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో నూతన రోడ్ల శాంపిల్స్ సేకరించి నాణ్యత లోపిస్తే వాటిపై చర్యలు తీసుకుంటున్నామని రోడ్డు భవనాల క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజనీర్ పి. సతీష్ తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలో రాంచంద్రగూడెం నుండి రాజీవ్ చౌక్ వరకు 13 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన రోడ్డు ఇంజనీర్లు శాంపిల్స్ సేకరిస్తున్న సందర్భంగా ఆయనను కలిసిన విలేఖరులతో మాట్లాడుతూ మునిసిపల్ ఫండ్స్ తో చేపట్టిన పనుల సాంపిల్స్ సేకరిస్తున్న పరీక్షలు నిర్వహిస్తామని నాణ్యత లోపిస్తే రికవరీ, శిక్ష తదితర చర్యలుంటాయాన్ని పునర్నిర్మామానానికి ఆదేశిష్మామ్మన్నారు. ప్లైదండ- హుజుర్నగర్ రోడ్డు విషయంలో రికవరీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఆయన వెంట సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ దాసు, నేషనల్ హై వే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యుగంధర్, డిఇఇ గణేష్, ఏఇ రాంబాబులున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

### ఆర్డీఓ చెన్నయ్య

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని స్థానిక ఆర్డీఓ బి. చెన్నయ్య కోరారు. శనివారం స్థానిక రెవిన్యూ డివిజనల్ కార్యాలయములో మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మండల తహాశీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, సమస్యలపై స్పష్టమైన పరిష్కారం చేయాలని, ప్రభుత్వ భూముల యొక్క సంరక్షణకై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఎఓ పి.రాధ, సమావేశంలో తహాశీల్దార్లు ఎన్హరిబాబు, ఎండి జమీరుద్దీన్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సురేష్ పాల్గొన్నారు.



## సురభి మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



వార్త 8లో

## తెలంగాణ హైకోర్టు జడ్జికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, డీసీపీ...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కేంద్రానికి తెలంగాణ హైకోర్టు జడ్జీ, జనగామ జిల్లా పరిపాలన న్యాయమూర్తి శ్రీ జస్టిస్ జె. శ్రీనివాస రావు జనగామ జిల్లాలో పర్యటనకు వచ్చిన సందర్భంగా శనివారం ఆర్ అండ్ బీ అతిధి గృహంలో పోలీస్ కవాత్ నిర్వహించిన అనంతరం, మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, డిసిపి సీతారామ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ, రోహిత్ సింగ్, తదితరులు పాల్గొన్నారు...



## నాంపల్లి జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో ఘనంగా స్వపరిపాలన



వార్త 8లో

## కాంగ్రెస్ వాళ్లు పాలనను వదిలేసి లంకె బిందెల కోసం గడ్డపారులతో దొంగల్లా తిరుగుతున్నారు..



వార్త 2లో

## ఖమ్మం ఎంపి సీటుకు ఫుల్ డిమాండ్

వార్త 2లో



## కురుమలు అన్ని రంగాల్లో ముందుండాలి



వార్త 8లో

# కాంగ్రెస్ వాళ్లు పాలనను వదిలేసి లంకే బిందెల కోసం గడ్డపారులతో దొంగల్లా తిరుగుతున్నారు..

## -బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం. దుండిగల్ పురపాలక పరది బహదూర్ పల్లి లోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మల్కాజిగిరి పార్లమెంటరీ సన్నాహక సమావేశానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన కేటీఆర్ మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు పరుస్తామని చెప్పే గద్దెనెక్కిన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుంటే 101 వ రోజు నుంచి బొంద తొవ్వడం మొదలు పెడదామన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నాటినుండి కేసీఆర్ని బదనాం చేయడం తప్ప రేవంత్ రెడ్డి చేసే పని ఏమీ లేదన్నారు.అనంతరం ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే.మాట్లాడుతూ గత పదెళ్ల కాలంలో నియోజకవర్గ అభివృద్ధితో కుత్బుల్లాపూర్ ముఖచిత్రాన్ని మార్చామని, చేసిన అభివృద్ధితో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నుంచి అత్యధిక ఓటింగ్ చేసుకుంటూ మల్కాజ్గిరి అభ్యర్థిని.గెలిపించుకుంటామన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన యాభై రోజుల్లోనే ఈ పాలనలో తెలంగాణ ప్రజలు విసిగివేజారి మాకొద్దు ఈ ప్రభుత్వము అనే స్థాయికి తీసుకొచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కి చెందిన కార్పొరేటర్లు, నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్, దుండిగల్ - కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్లు, పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# ఈ నెల5న బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



ఈ నెల 5 సోమవారం ఉదయం 10 గంటలకు మిర్యాలగూడ పట్టణం నందిపహాడ్ టీఎన్ఆర్ గార్డెన్స్ లో ముఖ్యకార్యకర్తల సమావేశము, మిర్యాలగూడ నియోజక వర్గ సర్పంచ్ లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు.సమావేశానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి గారు మరియు రోడ్డు, భవనాల శాఖా మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హాజరావుతున్నారని తెలిపారు. మిర్యాలగూడ నియోజక వర్గ ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, టౌన్ వార్డు ఇంచార్జ్ లు, వైస్ ఎంపీపీ లు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, ఎఎంసి పాలకవర్గం, పాక్స్ చైర్మన్, డైరెక్టర్ లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ అభిమానులు, మిర్యాలగూడ టౌన్, మిర్యాలగూడ మండలం, దామరచర్ల, అడవిదేవులపల్లి, వేములపల్లి, మాడ్గులపల్లి మండలాల, పట్టణంలోని అన్ని వార్డుల, అన్ని గ్రామాల అన్ని విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, మహిళా, యువజన, కార్మిక, విద్యార్థి, రైతు విభాగాల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయలని కోరారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి..ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. శనివారం మిర్యాల గూడ పట్టణంలోని మినా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రోటరీ గ్లోబల్ విజార్డ్స్, రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ సహకారంతో మీనా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మినా ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. మున్సిపల్ చైర్మన్ భార్గవ్ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన డాక్టర్లచే నిర్వహిస్తున్న వైద్య శిబిరంను పట్టణవాసులు వినియోగించుకోవాలన్నారు. కళాశాల చైర్మన్ మహమూద్ అలీ మాట్లాడుతూఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్, ఈఎన్టి స్క్రీనింగ్, గైనకాలజిస్ట్ పరీక్షలు, జనరల్ ఫిజీషియన్, దంత పరీక్షలు, కంటి పరీక్షలు 350 మందికి ప్రముఖ డాక్టర్లు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు షహలా బతుల్, డాక్టర్ సుమ్మయ బతుల్, రోటరీ గ్లోబల్ విజార్డ్ ప్రెసిడెంట్ శ్రీ వర్ధన్ గంట రోటరీ క్లబ్ గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ శివశంకర్, సురేన్, నంబూరి వెంకటరాజు, ఎంఎన్జే క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్స్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ వాణి, మెగా వైద్య శిబిరం కోఆర్డినేటర్ కరుణాకర్, విభాగాతిపతులు అధ్యాపకులు, మున్సిపల్ కౌన్సిలర్ ఉదయభాస్కర్, డిసిసిబి మాజీ డైరెక్టర్ సజ్జల రవీందర్రెడ్డిలు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపి సీటుకు ఫుల్ డిమాండ్







## -కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్నోళ్ళకు దక్కేనా...?



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 10 స్థానాలలో 9 స్థానాలు గెలిచింది.ఖమ్మం కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా ఎవరిని బరిలో దించినా ఈజీగా గెలవచ్చు.దీంతో ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు వారి కుటుంబ సభ్యులకు ఎంపి టిక్కెట్ ఇప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.నిన్న డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణీ మల్లు నంధిని భారీ క్యాన్వాయ్ తో వెళ్ళి దరఖాస్తు చేశారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు తుమ్మల యుగందర్ సైతం ఎంపి టిక్కెట్ ఆశిస్తున్నారు.రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటీ శ్రీనివాసరెడ్డి తన తమ్ముడు ప్రసాద్ రెడ్డి కి ఖమ్మం ఎంపి సీటు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.వీరే కాక కొత్తగా తెలంగాణ మాజీ హెల్త్ డైరక్టర్ గడల శ్రీనివాసరావు ఖమ్మంలో వివిసి మోటర్స్ సంస్థల చైర్మన్ వంకాయలపాటీ రాజా లు సైతం ఎంపి టిక్కేట్ కోసం ధరఖాస్తు చేశారు.కాంగ్రెస్ సీనీయర్ నేత వి హనుమంతురావు నాకు ఖమ్మం కేటాయించాలని కోరుతున్నారు.ఖమ్మం ఎంపిగా ఎన్నికై కేంద్ర మంత్రి పదవీ చేపట్టి ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేసి ఖమ్మం జిల్లాకు నవోదయ విధ్యాలయం కేంద్రీయ విధ్యాలయం బౌద్ద స్తూపం పర్యాటక కేంద్రంగా మార్చిన ఫైర్ బ్రాండ్ రేణుకా చౌదరి ఖమ్మం ఎంపి టిక్కెట్ నాకు తప్ప అడిగే హక్కు ఏవరికీ లేదు.నేను ఖచ్చితంగా పోటీ చేస్తా సోనియా గాంధీ వస్తే త్యాగం చేస్తానని అంటున్నారు.ఖమ్మం ఎంపి టిక్కేట్ కాంగ్రెస్ పార్టీని ఏప్పటినుండో నమ్ముకున్నోళ్ళకు ఇస్తారో అధికారం కోసం వచ్చిన ప్యారాశ్యూట్ లీడర్లకు ఇస్తారో వేచీ చూడాలి మరి.



# గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి...!

**రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)....!!**

**జిల్లా కలెక్టర్లతో ప్రత్యేక అధికారులతో రివ్యూ....!!!**

**పకడ్బందీగా విధులు నిర్వహిస్తూ మన గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి:: రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**

**ఫిబ్రవరి 7 నుంచి 15 వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహణ**

**రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ప్రణాళికబద్ధంగా చర్యలు**

**ప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పన**

**దిశగా కార్యాచరణ రూపొందించాలి**

**ఉపాధి హామీ కింద మంజూరు చేసిన పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలి**

**ప్రత్యేక అధికారులతో గ్రామ పంచాయతీల పాలన అంశంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి**





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జిల్లాలో పకడ్బందీగా విధులు నిర్వహిస్తూ మన గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది, రాబోయే వేసవి కాలంలో ఎట్టి పరిస్థితుల్లో తాగునీటి ఇబ్బందులకు గురికాకుండా పకడ్బందీ కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ప్రత్యేక అధికారులచే గ్రామ పంచాయతీ పాలన నిర్వహణ పై పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, హనుమంతరావులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జనగామ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్ తో కలిసి కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య పాల్గొన్నారు. లిరాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూగ్రామాల్లో సర్పంచ్ లు పదవి కాలం ముగిసినందున మళ్ళీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారులతో పాలన సాగించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి మండల స్థాయి అధికారులు ప్రత్యేక అధికారిగా నియమించామని మంత్రి అన్నారు. ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారికి గ్రామం పై సంపూర్ణ బాధ్యత హక్కులు ఉంటాయని, ప్రత్యేక అధికారులు నూతన పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించుకొని, గ్రామ పంచాయతీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతి గ్రామ పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేయాలని మంత్రి సూచించారు. ఫిబ్రవరి 7 నుంచి ఫిబ్రవరి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని, ప్రజలను యువతను మహిళలను భాగస్వామ్యం చేస్తూ గ్రామాలను అద్దంలా తయారు చేయాలని, ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చివరి రోజున గ్రామసభ నిర్వహించాలని పారిశుద్ధ కార్మికులకు సన్మానించాలని మంత్రి సూచించారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్లు శుభ్రం చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని, గ్రామంలో ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలందరిని భాగస్వామి చేస్తూ అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పన దిశగా కార్యాచరణ రూపొందించాలని మంత్రి అన్నారు. మేడారం జాతరలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ చర్యలు తీసుకుంటున్నామని, అదే సమయంలో భక్తులు సైతం జాతరకు ప్లాస్టిక్ తీసుకురాకుండా అవగాహన కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో నిర్వహించే జాతరలో సైతం ప్లాస్టిక్ వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక అధికారులు తాగునీటి సరఫరాపై దృష్టి సారించాలని, మిషన్ భగీరథ కార్యక్రమం కింద ప్రతి గ్రామానికి తాగునీరు బల్క్ సరఫరా జరుగుతుందని, గ్రామంలో అంతర్గత సరఫరా బాధ్యతలను గ్రామ పంచాయతీకే అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, త్రాగునీటి ఇబ్బందులను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కోటి రూపాయలు నిధులు కేటాయించిందని మంత్రి అన్నారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేలా మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత కల్పించాలని, అందుబాటులో ఉన్న ఆర్థిక సంఘం నిధులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ గ్రామాల్లో అవసరమైన పనులు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద అధిక మొత్తంలో కూలీలకు పని దొరికేలా చూడాలని, వర్కింగ్ సైట్ లో ఉపాధి కూలీలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని, ఉపాధి హామీ కింద మంజూరు చేసిన పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. లిరాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూగ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైన నేపథ్యంలో నూతన పంచాయతీరాజ్ చట్టం, గ్రామపంచాయతీ వీధి నిర్వహణ విధానాలు వంటి అంశాలపై ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పిస్తూ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాబోయే వేసవి కాలంలో తాగునీటికి ఇబ్బందులు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో త్రాగునీటి కనెక్షన్లపై సర్వే నిర్వహించి, ఇంకా నల్లా కనెక్షన్ లేని ఇండ్లు గుర్తించాలని అన్నారు. త్రాగునీటి సరఫరాకు సంబంధించి ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకునే అవకాశం ఉందని, అవసరమైన చోట నీటి లీకేజీ మరమ్మత్తు పనులు, నేటి సరఫరా పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గ్రామంలో అంతర్గత నీటి సరఫరా, నూతన నల్ల కనెక్షన్ పనుల ప్రతిపాదనలు తయారుచేసి జల్ జీవన్ మీషిన్ ద్వారా నిధులు పొందాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులు ఎన్నికల కంటే ముందే గ్రౌండ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వం గురుకులాలు పాఠశాలల్లో చర్య విద్యార్థులకు అందించే స్కూల్ యూనిఫాం లు స్వయం ఉపాధి మహిళా సంఘాల ద్వారా కుట్టించాలని ప్రభుత్వం భావిస్తుందని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అనుసరించాల్సి విధానం పై ప్రణాళిక రూపొందించి సమర్పించాలని అన్నారు. పంచాయతీలో తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శి ఉండే విధంగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు,రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు గురి కాకుండా అవసరమైన అన్ని చర్యలు ప్రణాళిక ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో త్రాగునీటి సరఫరా కాని వార్డులను గుర్తించి, అక్కడికి సైతం నీటి సరఫరా అయ్యే విధంగా అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రత్యేక అధికారుల ద్వారా గ్రామ పంచాయతీల పాలన నిర్వహిస్తామని వారికి నూతన పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పిస్తామని అన్నారు. ప్రతి గ్రామానికి ఒక ప్రణాళిక రూపొందించుకొని ప్రత్యేక పారిశుధ్య డ్రైవింగ్ విజయవంతంగా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. మేడారం జాతర సమయంలో భక్తులు తీసుకోవాల్సిన చర్యలు, పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ రహిత జాతర నిర్వహణకు అవసరమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు,ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మొగులప్పా, జడ్పీ సీఈఓ అనిల్ కుమార్, ఐబి, పిఆర్, మిషన్ భగీరథ ఈఈలు శ్రీకాంత్, చంద్రశేఖర్, శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..




**అక్షిత, చిట్యాల**

చిట్యాల పట్టణ కేంద్రంలోని సెంట్ మేరీ పాఠశాలలో శనివారం స్వపరి పాలన దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా, పాఠశాల సిబ్బంది గా వేషధారణ గావించి తమ పాత్రలను విభిన్నంగా పోషించారు. విద్యార్థులు తమ వేషధారణతో పాటు హవా భావాలతో కూడా పలువురిని ఆకట్టుకున్నారు. అనంతరం సాయంత్రం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కర స్పాండెంట్ అలెగ్జాండర్, డైరెక్టర్ జానకిరామ్, సిబ్బంది యాదగిరి రెడ్డి, సిలువెరు యాదగిరి, బిక్షం రెడ్డి, హరికృష పాల్గొన్నారు..

# బాధిత కుటుంబాలకు పరామర్శ...ఆర్థిక సహాయం:



**అక్షిత, చిట్యాల**

చిట్యాల కు చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకుల కుటుంబ సభ్యులను గుత్తా వెంకట్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పరామర్శించారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల ఉషయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకొని ఆయన స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే రోడ్డు ప్రమాదానికి గురై వికలాంగుడైన పాల బిక్షంను ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించి 10,000 ఆర్థిక సాయం అందజేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుకెందర్ రెడ్డి కి వీరు చాలా ఏళ్లుగా విధేయులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, మండల బిఆర్ఎస్ నాయకుడు పోలేపల్లి సత్యనారాయణ, పాల సూరయ్య, వేలుపల్లి సందీప్, కుక్కల బిక్షం, చిన్నపాక నాగరాజు లు పాల్గొన్నారు..

# హాస్పిటల్ యాజమాన్యాలకు ఎంపీజే క్యాలెండర్లు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం లోని స్థానిక వైరా రోడ్డు నందు గల పల్స్ హాస్పిటల్ డాక్టర్ అన్వర్ కి జోయా వింగ్స్ అధిపతి రబ్బానికి ఖమ్మం జిల్లా ఎంపీజే అధ్యక్షులు షేక్ ఖాసిం నూతన సంవత్సర క్యాలెండర్ ను అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీజే చేస్తున్న సామాజిక కార్యక్రమాలు నిస్వార్థమైనవి అమూల్యమైనవి అన్నారు. తాము ఎల్లప్పుడూ ఎంపీజే కు తోడుగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎంపీజే అధ్యక్షులు షేక్ ఖాసిం ఆసుపత్రి యజమానులైన డాక్టర్ డాక్టర్ అన్వర్ మరియు రబ్బానీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిజె జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం తో పాటు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి గఫార్ జిల్లా కోశాధికారి ఎండి హకీమ్ పాల్గొన్నారు.



# ఖమ్మంలో మెగా జాబ్ మేళా విజయవంతం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**





యువత మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకుని ఉద్యోగావకాశాలు పొందాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం సర్దార్ పటేల్ స్టేడియంలో తెలంగాణ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. మెగా జాబ్ మేళాను కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాదిమంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు వివిధ కంపెనీలు మెగా జాబ్ మేళా ను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని మెగా జాబ్ మేళాకు వచ్చినవారు ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. హైదరాబాద్ వరంగల్ తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన 65 పైగా కంపెనీలు 5000 పైగా ఉద్యోగావకాశాలను కల్పించేందుకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 45 వేల నుండి 50 వేల వేతనం గల ఉద్యోగాలు 500 ఉండగా 25 వేల నుండి 45 వేల మధ్యలో 3 వేలకు పైగా ఉద్యోగాలున్నట్లు ఆయన అన్నారు. ఒక ఫ్రెషర్ కి ఆఫ్ క్యాంపస్ ద్వారా ఇది మంచి అవకాశమని అన్నారు. ఎక్కడ అవకాశాలు ఉంటే అక్కడకి వెళ్ళడానికి సిద్ధంగా ఉండాలని వచ్చిన ఏ చిన్న అవకాశమైనా విడిచి పెట్టక ఒక్కో మెట్టు ఎదుగుతూ లక్ష్యం చేరాలన్నారు. ప్రతి ఉద్యోగం ఒక పాఠం వంటిదని ప్రతి ఉద్యోగం లో ఎంతో నేర్చుకోవచని నైపుణ్యం అనుభవం పొంది కెరీర్ పరంగా ఎడగాలన్నారు. ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగకల్పన చేయనుందని ఇప్పుడు పొందే ఉద్యోగాలతో ఉపాధి పొందుతూ మన కాళ్ళ మీద మనం నిలబడి ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధం కావాలన్నారు. యువత విద్యార్థులు అర్హతలను బట్టి ఉద్యోగావకాశాలను పొందాలన్నారు. ఉద్యోగావకాశం ఎక్కడ వచ్చిన చేయడానికి సిద్ధం కావాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందికర వాతావరణం లేకుండా అభ్యర్థుల ఇంటర్వ్యూలు సాఫీగా సాగేవిధంగా నిర్వహిచాలని జాబ్ మేళా చేపట్టిన కంపెనీ ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా మెగా జాబ్ మేళా లో ఆర్డర్ పొందిన ఇద్దరికి ఆఫర్ లేటర్లను అందజేశారు. ఇట్టి జాబ్ మేళా కు జిల్లాలో 11530 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా వివిధ కంపెనీలకు 1122 మంది యువత ఎంపిక కాగా 2698 మంది యువత షార్ట్ లిస్టెడ్ అయినట్లు కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులకు వివిధ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేసిన వారికి ఆఫర్ లెటర్స్ అందజేస్తారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉద్యోగార్థులకు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసులు క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి జిల్లా ఉపాధికల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ వివిధ కంపెనీల ప్రతినిధులు ఉద్యోగార్థులు పాల్గొన్నారు.

**వసతులు కరువు**

ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం లో జాబ్ మేళాకు 12 వేల రాకతో వారికి సరిపడా వసతులు కల్పించలేదని జాబ్ మెళా కు స్టేడియం అనుకూలంగా లేదు. గ్రౌండ్ వాకింగ్ ట్రాక్ పై నిర్వహించటంతో నిరుధ్యోగ ఆభ్యర్దులు ఇబ్బందులు పడ్డారు.

# సాగు, త్రాగునీటికి అధిక ప్రాధాన్యత కల్పించాలి.

జెడ్పి చైర్ పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్.

జిల్లా అభివృదే లక్ష్యంగా పనిచేయాలి.

మండల స్థాయి సమావేశాల్లో అధికారులు తప్పక పాల్గొనాలి.

జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.



**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

జిల్లాలో సాగు, త్రాగునీటికి అధిక ప్రాధాన్యత కల్పించాలని జెడ్పి చైర్పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ అన్నారు. శనివారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగేందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఈ యాసంగిలో 3 లక్షల 67 వేల ఎకరాలలో వరి పంట సాగు ఉందని సాగు నీరు కొరకు రైతాంగం ఇబ్బంది పడకుండా పంట చేతికి అందే వరకు సాగునీరు అందించాలని అన్నారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగునీరు అందక ఇబ్బందులు రావద్దని ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ,పంచాయతీ అధికారులను ఆదేశించారు. తదుపరి సభ్యలతో కలసి 2024-25 సంవత్సరానికి సంబంధించిన జెడ్పి బడ్జెట్ ను ఆమోదించారు. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అన్ని శాఖలు దృఢసంకల్పంతో పనిచేయాలని అన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం పది కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అదేవిధంగా ప్రతి నియోజకవర్గానికి అత్యవసర పనులకు కోటి రూపాయల వరకు ఖర్చు చేసుకోవచ్చని తెలిపారు. జిల్లాలలో రైతు బంధు పథకం లో భాగంగా రైతాంగానికి పెట్టుబడి సహాయం కింద 2023 వానాకాలం పంటకు గాను 2,76,764 మందికి రూ.310.82 కోట్లు అందించామని అలాగే ఇప్పటి వరకు ఈ యసంగికి 1,19,965 రైతులకు రూ. 46.28 కోట్లు ఖాతాల్లో జమ చేసాని అన్నారు. రైతుబంధు నిధులు మూడెకరాల వరకు ఇచ్చిందని త్వరలో దాదాపు ఎనభై వేల మంది కి ప్రభుత్వం అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. వేసవికాలం దృష్ట్యా త్రాగు, సాగు తాగునీటి కొరతను తీర్చేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసి అందిస్తామని అన్నారు. ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, కళాశాలలు అలాగే వసతి గృహాలకు విద్యుత్ కొరత లేకుండా నిరంతరాయంగా సరఫరా చేయనున్నట్లు చెప్పారు. ఇటీవల గ్రామపంచాయతీ సర్పంచ్ లు పదవీకాలం పూర్తయిన సందర్భంగా జిల్లా యంత్రాంగం తరపున వారు అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. నియమించబడిన ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ముఖ్యంగా త్రాగునీరు, లైటింగ్,పారిశుధ్యం, ఎన్ఆర్ఈజీఎస్ కి సంబంధించిన వివిధ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో పేదలకు మెరుగైన వైద్యంతో పాటు గర్భిణులకు సాధారణ ప్రసవం జరిగేలా వైద్యాధికారులు ప్రత్యేక కృషి చేస్తున్నారని అన్నారు. వచ్చే వేసవి దృష్ట్యా ప్రతి అవాసానికి త్రాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. మండల సమావేశాలకు అధికారులు తప్పకుండా హాజరు కావాలని ప్రజా ప్రతినిధుల సూచనలను పరిగణలోకి తీసుకోవాలని అధికారులకు ఈ సందర్భంగా సూచించారు. రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య మాట్లాడుతూ కె.ఆర్. ఎం.బి పరిధిలోకి తెలంగాణ నీటి ప్రాజెక్టు లను తీసుకుని పోవద్దని మన ప్రాజెక్టులపై మన హక్కులు ఉండాలని అన్నారు. నాగార్జున సాగర్ లో నీటి లభ్యత లేకపోవడం వలన వచ్చే వేసవికాలంలో త్రాగునీటి సమస్య వచ్చే ప్రమాదం వుందని, సాగర్ ఎడమ కాలువ నుండి నీటిని వదిలి చెరువులను నింపాలని అన్నారు. పాలేరుకు వెళుతున్న నీటిని సాగర్ ఎడమ కాలువ పరిధిలోని మిర్యాలగూడ, హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గం లోని గ్రామాలలో చెరువులు నింపాలని అన్నారు.

# ఆక్రమణకు గురవుతున్న సొసైటీ స్థలం

**ధ్వంసమైన క్రీడా ప్రాంగణం**

**చర్యలు తీసుకోవడంలో విఫలమైన జిహెచ్ఎంసి అధికారులు.**

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**



చిన్నారుల ఆహ్లాదం కోసం లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన క్రీడా ప్రాంగణం పూర్తిగా ధ్వంసం అయింది. క్రీడా ప్రాంగణానికి ఆనుకొని జరుగుతున్న ఓ నిర్మాణ వ్యర్థాలను, సామాగ్రిని క్రీడా ప్రాంగణంలో వేయడంతో చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన క్రీడా పరికరాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. నిత్యం ప్రజాప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు రాకపోకలు సాగించే ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న ఖరీదైన సొసైటీ స్థలం అన్యాక్రాంతం అవుతున్న కోట్ల రూపాయల విలువ చేసే స్థలం కబ్జాకు గురవుతున్నా అధికారులు గాని, సొసైటీ సభ్యులు గాని చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో గల పాత ఎం. ఐ. జి కాలనిలో గతం లో చిన్నపిల్లలు స్థానిక టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులకు సంబంధించిన నిర్మాణం కావడంతోనే సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు వెనకడుగు వేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బహిరంగ మార్కెట్లో కోటిన్నర విలువచేసే ఖరీదైన స్థలం కబ్జా అవుతున్నా సొసైటీ సభ్యులు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పార్కులో ఏర్పాటు చేసిన క్రీడా సామాగ్రి పూర్తిగా ద్వ%శీ%సమవడంతో చిన్నారులకు క్రీడా ప్రాంగణం కరువైందని చుట్టుపక్కల వారు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అటు జి. హెచ్. ఎం. సి. అధికారులు గాని, సొసైటీ సభ్యులు గాని ఎందుకు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పని చేస్తాం ...చిన్నమల్ల బాబు

చేర్యాల,ఫిబ్రవరి 3 అక్షిత ప్రతినిధి: జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గం ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు,చేర్యాల మండలంలోని నాగపురి గ్రామంలో కాంగ్రెస్ మండల నాయకుల ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీలను నియమించడం జరిగింది. వారిలో గ్రామ శాఖ అధ్యక్షునిగా చెన్నమల్ల బాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జీడాల బాలరాజు (వినయ్), ఇందిరమ్మ కమిటీ అధ్యక్షునిగా బండ కింది మురళి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నమల్ల బాబు మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన కొమ్మూరి ప్రతాపరెడ్డికి మండల నాయకులకు మరియు గ్రామ నాయకులకు ధన్యవాదములు తెలుపుతూ, రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పిఏసిఎస్ డైరెక్టర్ కొమ్మురవి, మండల నాయకులు మంజ మల్లేశం,రంగు శంకర్ గౌడ్, భూమని బాలరాజు, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కర్క సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్. కేటీఆర్

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆ హామీలను నెరవేర్చకుండా పాలన సాగిస్తున్నదని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని శనివారం కూకట్‌పల్లిలోని ఎన్.కే.ఎన్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్త్యమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆ హామీలను నెరవేర్చకుండా పాలన సాగిస్తున్నదని అన్నారు. తాము వంద రోజుల పాటు వేచి చూస్తామని, ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ప్రజలతో కలిసి ప్రజా ఉద్యమాలు చేపడుతామని తెలిపారు. ఫ్రీ బస్ పథకానికి తాము వ్యతిరేకం కాదని, కానీ సరైనన్ని బస్సులు లేకుండా పథకం అమలు చేయటం వల్ల బస్సులలో ప్రయాణించే మహిళలు, పురుషులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఫ్రీ బస్ పథకం వల్ల ఆటో డ్రైవర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ రోజు వరకు 16 మంది ఆత్మహత్య చేసుకున్నారని, రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు ప్రతి నెల పదివేల రూపాయలు సహాయం అందించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో తెలంగాణ గళం వినిపించాలంటే రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థులను ఆదరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఈనాడు కూకట్పల్లి నియోజకవర్గంలో భారీ మెజారిటీతో తాను గెలిచాను అంటే దానికి కేటీఆర్,నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి ,సంక్షేమమే ముఖ్య కారణమని అన్నారు. అలాగే ఎంతో నిబద్ధతతో




పనిచేసే కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే నాకు అండగా ఉండి ఇంత మెజారిటీ సాధించడానికి కృషి చేశారని వారిని ఎప్పటికీ మర్చిపోనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గానికి గతంలో పదవుల పంపకం విషయంలో కొంత అన్యాయం జరిగిందని భవిష్యత్తులో కూకట్పల్లి నియోజకవర్గంకు పెద్దపీట వేయాలని కోరగా దీనికి కేటీఆర్ సానుకూలంగా స్పందించారన్నారు. అలాగే ఎంతో విజన్ ఉన్న నాయకుడు కేటీఆర్ అని భవిష్యత్తులో కాబోయే ముఖ్యమంత్రి ఆయనేనని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి కూకట్పల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజు, కూకట్పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా,నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు....హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు. ఎన్నికల అధికారులు.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

ఫిబ్రవరి 4 ఆదివారం హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఎలక్షన్ కమిషన్ అధికారులు.ఈ సందర్భంగా ఎలక్షన్ కమిషన్ అధికారులు రాములు,టైల్స్ శ్రీనివాస్, ఏక్ నాథ్ దుస్గే, మాట్లాడుతూ ఆదివారం జరగబోయే హనుమాన్ నగర్ ఎన్నికల్లో సొంత ఇంటి యజమానులు ఇంటికి ఒక్కరు ఓటు వేసి బస్తి అభివృద్ధికి సహకరించగలరని విజ్ఞప్తి చేసిన ఎన్నికల అధికారులు.

# బాధ్యత యుతంగా ఇంటి,నల్లా, పన్నులు చెల్లించాలి...!

**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్...!!**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శనివారం, పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో ఇంటి పన్ను, నల్లా పన్ను, ఇతర పన్నులపై అవగాహన



సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్. మాట్లాడుతూ పట్టణంలో 32% పన్నులు వసూలయ్యాయన్నారు.ట్రేడ్ లైసెన్స్ పై వ్యాపారులకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధిలో తోడ్పాటునందించాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, కౌన్సలర్స్, తదితరులు పాల్గొన్నారు.

# పదవి ఉన్నా లేకున్నా ప్రజా సమస్యలపై స్పందించిన పరికపల్లి శ్రీను



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణలో సర్పంచ్ ల పదవీ కాలం పూర్తైంది.కాని కొణిజర్ల మండలం పెద్ద మునగాల పంచాయితీ లో వైరల్ ఫివర్ భాధితులు ఉన్నారని తాజా మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను ప్రతి వీధిలో డ్రైనేజ్ లు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ ఫాగింగ్ పారిశుధ్య పనులలో పాల్గొంటు చేయించారు. ప్రజలంతా అధైర్య పడవద్దని ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.డాక్టర్లను పిలిపించి ఊర్లో క్యాంప్ లు నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహించారు.గ్రామంలో డెంగ్యూ కేసులని అసత్య ప్రచారాలు నమ్మవద్దని డెంగీ తో ఎవరు చనిపోలేదని గుండె పోటుతో ఇద్దరు కిడ్నీ వ్యాధితో ఒకరు మృతి చెందారని తెలిపారు.కొంత మంది కావాలని అసత్య ప్రచారాలు చేస్తున్నారని రాజకీయాలు మాని ప్రజలకి సేవ చేయాలని పిలుపునిచ్చారు.



# కార్మికుల ఆరోగ్యమే పరిశుభ్రతకు మార్గం

**-కార్మికుల ఆరోగ్యమే మా ధ్యేయం**

**-జిల్లా లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ ప్రియాంక**

**-మున్సిపల్ చైర్మన్ పర్సన్ అన్నపూర్ణ శ్రీనివాస్**

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపాలిటీ శారటేషన్ సిబ్బంది ఆరోగ్యం కొరకై వెన్నెల హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపును ప్రారంభించిన జిల్లా లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ లి ప్రియాంకలి పాటు స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్మికలు ఎంత ఆరోగ్యంగా ఉంటారో సూర్యాపేట ప్రజలు కూడా అంతే ఆరోగ్యంగా ఉంటారు అని అన్నారు. మీ ఆరోగ్యాన్ని మీరు కాపాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి అని అన్నారు. శానిటేషన్ కార్మికుల ఆరోగ్యాన్ని పరీక్షించుటకు వచ్చినటువంటి వెన్నెల హాస్పిటల్ డాక్టర్లకు డా.మామిడి నరేష్ %వీదీదీూ వీణ% ఛాతీ వైద్యుడు ,%సతీ%.శ్రవణ్ %వీదీదీూ వీణ% వైద్యుడు ,%సతీ%.సాహితీ %వీదీదీూ%

సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా కరోనా టైం లో ప్రాణాలకు సైతం పణంగా పెట్టి ప్రజల ఆరోగ్య కాపాడుటకు మీరు చేసిన కృషి వల్ల సూర్యాపేట మున్సిపాలిటీ కార్మికులకు జాతీయ స్థాయి అవార్డు రావడం జరిగింది. కావున ఈ ఫ్రీ హెల్త్ క్యాంపును ప్రతి కార్మికులు సద్వినియోగం చేసుకొని మీ ఆరోగ్యాలకు కావలసిన మందులను తీసుకోగలరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ రామానుజుల రెడ్డి స్థానిక వార్డు కౌన్సిలర్ తాహెర్ పాషా,డి ఈ సత్య రావు,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సిహెచ్ శివప్రసాద్, ఇంజనీరింగ్ సెక్షన్ ఎస్ ఎస్ ప్రసాద్,వెన్నెల హాస్పిటల్ డాక్టర్ నరేష్, హాస్పటల్ సిబ్బంది బయ్యా దయాకర్, నవిలే నాగరాజు,వుప్పుల చైతన్య, శివ,భుక్య రవి,నసీర్, శ్రీకాంత్,వంశీ, మనుపూరి సాయి,పూజిత, విజిత,మున్సిపాలిటీ జవాన్లు, కార్మికులు పాల్గొన్నారు.



# కోటి రూపాయల భూమిని దానం ఇచ్చారు...!ఆదర్శంగా నిలిచారు...!!

**స్థలంలో మంచి అభివృద్ధి కార్యక్రమం చేపడుతాం...**

**-రాజకీయాలకు అతీతంగా సహకారం అందిస్తా...**

**5సంవత్సరాల వరకు ఉచిత వైద్యం చేయిస్తా..**

**నిరుపేదలకు నా జీతం త్యాగం చేస్తా ...**

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ....!!!**

**జనగామ , అక్షిత ప్రతినిధి:**







ప్రస్తుతం ఉన్న ఈ రోజుల్లో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. గజం స్థలం వేలల్లో రేటు పలుకుంది. సామాన్యులకు సొంతంగా ఇల్లు కట్టుకోవాలంటే ఈ రోజుల్లో చాలా తలకు మించిన భారమవుతోంది. కొంచెం స్థలం కోసం సొంత అన్నదమ్ములనైనా దూరం పెట్టే రోజులివి. ఉన్న భూమిని పంచుకోవడంలో ఎన్నో గొడవలు జరుగుతున్నాయి. తండ్రి సంపాదించిన ఆస్తిలో కూడా ఆడపడచులు, అన్నదమ్ముల మధ్య చాలా గొడవలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ రోజుల్లో భూముల గొడవలతో బంధాలను తెగతెంపులు చేసుకుని ఎప్పటికి కలవకుండా విడిపోతున్నారు. తనకున్న కోటి విలువైన భూమిని తమ గ్రామ అభివృద్ధి కోసం దానమిచ్చి మంచి మనసు చాటుకున్నారు..అతను ఎవరో కాదు..జనగామ మండలం వెంకిర్యాల గ్రామ మాజీ సర్పంచ్ కీర్తి. లక్ష్మి నర్సయ్య గారి తండ్రి కీ. శే :కీర్తి. వెంకట్రామయ్య- రుక్కమ్మ గారి జ్ఞాపకార్ధంగా గ్రామ అభివృద్ధి కోసం భూమిని దానం చేసిన మానవతా హృదయానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డితో పాటు గ్రామస్తులంతా అభినందనలు తెలిపారు..

-గ్రామాభివృద్ధికీ భూదానం చేసిన మాజీ సర్పంచ్..

జనగామ మండలం వెంకిర్యాల గ్రామ మాజీ సర్పంచ్ కీర్తిలక్ష్మి నర్సయ్య గారి తండ్రి కీ. శే :కీర్తి. వెంకట్రామయ్య-రుక్కమ్మ గారి జ్ఞాపకార్ధంగా కీర్తి వెంకట్రామయ్య-రుక్కమ్మ గారి జ్ఞాపకార్తంగా రూ. కోటి విలువైన భూ వితరణ కార్యక్రమం చేపట్టారు..ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిధిలుగా శాశనసభ మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వారి కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు వారికీ ఘనంగా స్వాగతం పలికారు..

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి :

-జనగామ నియోజకవర్గంలో లక్ష్మి నర్సయ్య అందరికి ఆదర్శం..

-భూమి ఇవ్వాలని అనుకున్నారు..ఇచ్చి మానవత్వం చాటుకున్నారు..

-కుటుంబ సభ్యులందరూ కలిసి గ్రామ అభివృద్ధి కోసం దానం చేయడం చాలా అరుదుగా ఉంటాయి..వారందరికీ శిరస్సు వంచి నమస్కారం చేస్తున్న..

-రెండు లేదా మూడు నెలల్లో ఈ స్థలంలో మంచి అభివృద్ధి కార్యక్రమం చేపడుతాం..

-ఈ స్థలంలో ఏర్పాటు చేసే కార్యక్రమంకు నా వంతుగా కృషి చేస్తాను

-ఈ గ్రామంలో ఎన్నికల సమయంలో వచ్చినప్పుడు హామీలు ఇచ్చాను..నాకు మంచి ఆశీర్వాదం ఇచ్చారు..

-ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారికి ఎక్కువ అభివృద్ధి పనులు జరుగుతాయి..ఆయినప్పటికీ కూడా నా పరిచయలతో తప్పకుండా నిధులు తీసుకవస్తా..

-ఎన్నికల హామీ మేరకు నియోజకవర్గ ప్రజలకు నీలిమ హాస్పిటల్ లో 5సంవత్సరాలు వరకు పైసా ఖర్చు లేకుండా చెపిస్తా..నాకు వచ్చే జీతం కేవలం పేదప్రజలకు అందచేస్తా..

-భూ పంచాయతీ ఉంటే నా దగ్గరికి రాకుంటే మంచిది..
వస్తే చట్ట పరంగా న్యాయ చేయాలనీ చెప్తున్నాను..

-అభివృద్ధి పనులు ఏమున్నా తప్పకుండా వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తాను..-గ్రామ ప్రజలు ఆర్ధికంగా అభివృద్ధి చెందాలి..

# విద్యార్థి విభాగం నూతన కమిటీలకై వినతి.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ విద్యార్థి విభాగం మరియు బిఆర్ఎస్ యూత్ వింగ్ స్థానంలో నూతన విద్యార్థి విభాగం, యూత్ వింగ్ కమిటీలను ఏర్పాటు చేయవలసిందిగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు వినతి పత్రం సమర్పించారు. కూకట్పల్లి నియోజకవర్గ కార్యకర్తల ముఖ్య సమావేశం శనివారం ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్ లో ఎమ్మెల్యే కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ యువ నాయకుడు భత్తుల చైతన్య యాదవ్ నేతృత్వంలో ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతన విద్యార్థి కమిటీ, మరియు యూత్ వింగ్ కమిటీలను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ కేటీఆర్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కేటీఆర్ త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా నూతన కమిటీలను వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.చైతన్య యాదవ్,సంతోష్ యాదవ్, ఉడిగి మహేష్, అఖిల్ యాదవ్,ఫణి, విశ్వనాథ్ రెడ్డి,లోకేష్ రెడ్డి, భాస్కర్, జీవన్, వరాహ, నందు, భీమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి

## బమ్మెర పోతన భాగవతం ఎంతో గొప్ప రచన

## తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె. శ్రీనివాస రావు



**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

గ్రామాభివృద్దే దేశాభివృద్ధి అని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, జనగామ జిల్లా పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ జె. శ్రీనివాస రావు అన్నారు.శనివారం నాడు, జనగామ, పాలకుర్తి, బమ్మెర పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆయన పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆలయం, బమ్మెర పోతన సమాధిని సందర్శించారు. అలాగే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేసిన అగ్రి లీగల్ ఎయిడ్ సెల్ ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలోనే మొదటిసారిగా అగ్రి లీగల్ ఎయిడ్ సెల్ ను తెలంగాణ హైకోర్టు ద్వారా పాలకుర్తిలో స్థాపించడం చాలా గర్వకారణమన్నారు. పాడి, భూ సమస్యల గురించి, అలాగే రైతులకు ప్రతి చట్టం గురించి అవగాహన కల్పించడానికి ఈ సెల్ ముఖ్య ఉద్దేశమన్నారు. రైతులు భూమి చట్టాల గురించి, వారి సమస్యల గురించి ఈ సెల్ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. రైతులు ఉంటేనే ప్రజలకి ఆహారం దొరుకుతుందని అన్నారు. అనంతరం బొమ్మెర గ్రామ పంచాయితీని సందర్శించి బొమ్మెర పోతన సమాధికి పూలమాలలు అర్పించారు. బొమ్మెర పోతన భాగవతం ఎంతో గొప్ప రచన అన్నారు. ఈ ప్రాంతాన్ని సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అంతక ముందు పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కోర్టులో ఉన్న న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు జిల్లాలోని సబ్ జైలును ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ ఉన్న ఖైదీలను భోజనం, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఒకసారి చేసిన తప్పు మరొకసారి చేయవద్దు. దీనివల్ల మీ కుటుంబం కష్టలపాలవుతుందని పేర్కొన్నారు. ఖైదీలకు ఎలాంటి సమస్యలు ఉన్న జిల్లా న్యాయ సేవధికార సంస్థ చైర్మన్, సెక్రెటరీలకు తెలియజేయవలసిందిగా కోరారు. అలాగే జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం జ్యూడిషియల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అలాగే సత్వరమే కేసుల డిస్పొసల్ కు తగు సూచనలు చేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి డీ. రవీందర్ శర్మ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి డీ. రవీందర్ శర్మ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి సీ. విక్రమ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఈ. సుచరిత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కూరెళ్ళ శ్రీనివాస రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు ఏ. బిక్షపతి, ఎం. స్టీవెన్, స్టేషన్ ఘనపూర్ ఆర్డిఓ రామ్ మూర్తి, న్యాయాధికారులు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ కొన్ని నెలల్లో మటుమాయమవుతుంది

## సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్.



సిద్ధిపేట అక్షిత న్యూస్.

తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ కొన్ని నెలల్లోనే మటుమాయమవుతుందని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మైనంపల్లి హనుమంతరావును సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6న సిద్ధిపేట నియోజక వర్గానికి సంబంధించి పట్టణంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు అట్టి కార్యక్రమానికి మైనంపల్లి హనుమంతరావు హాజరవుతారని నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి పలు సూచనలు చేస్తారని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. పదేళ్ల పాలనల్లో మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో మిగులు బడ్జెట్ ఉండగా పదేళ్లలో ఆరు లక్షల కోట్లు అప్పులు చేసి తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ కు కర్రు కాల్చి వాతపెట్టారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అదే గతి పడుతుందని బిఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. నాయకులు కార్యకర్తలు ఈనెల 6న జరగనున్న సమావేశానికి అధిక సంఖ్యలో హాజరుకావాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. అలాగే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసిన గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు సూర్య వర్మ గయాజుద్దీన్ గేదరి మధు రాశాద్ మజార్ మాలిక్ అయుబ్య సోహెల్ సాహిల్ బొమ్మల పాల్గొన్నారు.

# తలకొండపల్లి నూతన ఎస్సైని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పవన్ వాల్మీకి



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి :

తలకొండపల్లి మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై ఏ శ్రీకాంత్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పవన్ వాల్మీకి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియపరిచారు.

# గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్, ఉప సర్పంచ్ , వార్డు సభ్యుల కు ఘనంగా వీడ్కోలు సమావేశం



చిన్నకోడూర్, ఫిబ్రవరి 3 అక్షిత న్యూస్,

చిన్నకోడూర్, మండల పరిధి రామునిపట్ల గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు వీడ్కోలు సమావేశం త్వరలోనే ముగింసి పోవడంతో వారిని శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కవిత మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఏర్పాటు చేసి వారి చేతుల మీదుగా సన్మానం చేశారు. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లకు సన్మానించారు .ఐదు సంవత్సరాల కాలములో గ్రామానికి మరపురాని సేవలు చేశారని కొనియాడారు అని అన్నారు. మళ్లీ వారు ఉన్నత పదవులు ఉండాలని ఆశించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ బొల్లం కుమార్, వార్డు సభ్యులు గీత, నవీన, కవిత, రేణుక, వాణి ,లక్ష్మీ , భారతమ్మ, శ్రీనివాస్, శంకర్, కారోభారీ నారాయణ సింగ్,సఫాయి కార్మికులు, దేవయ్య మల్లయ్య, రత్నయ్య, నర్సింలు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కెఆర్ ఎంబి పరిధిలోకి తెలంగాణ నీటి ప్రాజెక్టులను తీసుకుని పోవద్దు

## రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్




సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:

కెఆర్ ఎంబి పరిధిలోకి తెలంగాణ నీటి ప్రాజెక్టు లను తీసుకుని పోవద్దని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శనివారం నాడు జిల్లా పరిషత్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగార్జున సాగర్ లో నీటి లభ్యత లేకపోవడం వలన వచ్చే వేసవికాలంలో త్రాగునీటి సమస్య వచ్చే ప్రమాదం వుంది. కాబట్టి సాగర్ ఎడమ కాలువ నుండి నీటిని వదిలి చెరువులను నింపాలని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. పాలేరుకు వెళుతున్న నీటిని సాగర్ ఎడమ కాలువ పరిధిలోని మిర్యాలగూడ, హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గం లోని గ్రామాలలో చెరువులు నింపాలని ఎంపి తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో పనుల నిమిత్తం ప్రతి నియోజకవర్గానికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు ఎంపి బడుగుల విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం నుండి సాగర్ కు నీటిని విడుదల చేయాలని, కర్ణాటక ప్రభుత్వం తో మాట్లాడి ఆలమట్టి నుండి నీటి విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని ఎంపి తెలిపారు. క్రిష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డు పరిధిలోకి నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టు లు వెళ్లడం వలన తెలంగాణ రాష్ట్రం తన హక్కులను కోల్పోతుందని, కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రాజెక్టు లను కెఆర్ ఎంబి పరిధిలోకి తీసుకుని వెళ్లవద్దని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ ప్రతిపాదించిన తీర్మానాన్ని సమావేశంలో జెడ్పిటిసిలు బలపరచడంతో చైర్మన్ ఆమోదించారు. శ్రీశైలం నుండి సాగర్ కు నీటి విడుదల చేసి త్రాగునీటి అవసరాలకు నీళ్లు విడుదల చేయాలని ఎంపి అన్నారు. రాబోయే వేసవికాలంలో కరెంటు సరఫరా లో ఇబ్బందులు లేకుండా చూడాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. రైతు బంధు కేవలం మూడెకరాల వరకే ఇచ్చారని, మిగిలిన వారికి కూడ రైతు బంధు ఇవ్వాలని అన్నారు. రెండు లక్షల రైతు రుణమాఫిలను వెంటనే అమలుచేయాలని అన్నారు.

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు

అక్షిత న్యూస్ రాయపర్తి

మండల కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి జన్మదినం సందర్భంగా రాయపర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులడు ఈదులక%శీ%టి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమా%శీ%డ్ల తిరుపతి రెడ్డి హాజరయ్యి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాయపర్తి ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్య నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులక%శీ%టి రవీందర్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు మహమూద్ గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్ పిఎసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అఫ్రోజ్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థిత్వం సమర్పించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి.

సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:

శనివారం.నల్గొండ పార్లమెంట్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషిచేస్తానని తనకు అవకాశం కల్పించాలని కోరడం జరిగింది.. గాంధీభవన్లో మీడియాతో మాట్లాడుతూ.. నాకు సూర్యాపేట ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోయినా పార్టీకి కట్టుబడి నిబద్ధతతో పని చేశాను.. నేను ఇండిపెండెంట్ గా పోటీ చేసినప్పుడు పార్టీ పెద్దలు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రోహిత్ చౌదరి నామినేషన్ విరమించుకోండి మీకు నల్గొండ ఎంపీ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.. నాకు నల్గొండ ఎంపీ ఇస్తారని అధిష్టానం పై పూర్తి నమ్మకం విశ్వాసం ఉందన్నారు.



# సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సురభి మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**చిన్నకోడూర్, ఫిబ్రవరి 3 అక్షిత న్యూస్,**

చిన్నకోడూర్ , మండల పరిధి గంగాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లింగారెడ్డి .సురభీ హాస్పిటల్ వీఆర్వో పరుశరాములు మాట్లాడుతూ సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఉచితంగా అందిస్తున్నటువంటి వైద్య శిబిరం గ్రామ ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, హాస్పటల్లో ఉచితవైద్యసేవలను అందించమన్నారు. ఈకార్యక్రమంలో మాచాపూర్ సర్పంచ్ బాబు, గుర్రాలగొంది ఎంపిటిసి హరీష్ ,సురభి హాస్పిటల్ మేనేజ్మెంట్. వెంకటేశ్వరరావు, మర్ టింగ్ ఇంచార్జీ చరణ్, డాక్టర్లు, నర్సింగ్ ,స్టాఫ్,మార్కెటి , స్టాఫ్ నర్స్, హాస్పిటల్ సిబ్బంది . పాల్గొన్నారు.

# నాంపల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఘనంగా స్వపరిపాలన

**నాంపల్లి, అక్షత న్యూస్:**

మండల కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అధికారులుగా ప్రజా ప్రతినిధులుగా ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలు నిర్వహించి దిగ్విజయం చేశారు పాఠశాల విద్యార్థులలో హెచ్.ఎం. గా రామావత్ నితిన్, సీఎంగా గాదపాక మేఘన, కలెక్టర్ గా నందిని, డీజీపీగా రంజిత్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి గా సిరివెన్నెల, డీఈవోగా యమున, ఎస్పీగా సాయికుమార్, జెడ్పి చైర్మన్ గా రోషన్, ఎమ్మెల్యేగా శివ బాలాజీ, ఎంఈఓ గా అనూష, ఆర్టీవో గా శృతి, విద్యాశాఖ కార్యదర్శిగా భాగ్యవతి, ఇతర అధికారులుగా టీచర్స్ గా వివిధ పాత్రలు పోషించారు. వారి ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సంజీవరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కురుమలు అన్ని రంగాల్లో ముందుండాలి

## –ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**చేర్యాల,ఫిబ్రవరి 3 అక్షిత ప్రతినిధి:**

కురుమల అన్ని రంగాల్లో ముందుండాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం యాదగిరి గుట్ట ఆలయ ఆవరణంలో చేర్యాల కురుమ సంఘం క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కురుమలు రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు.కురుమల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, కురుమల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల కురుమ సంఘం నాయకులు అందె బీరయ్య, అందె అశోక్, అందె నాని బాబు, మీస పార్వతి– సత్యనారాయణ, కామల్ల అనిల్, జంగిలి యాదగిరి, చిగుళ్ల రాములు, మేక యాదగిరి, బండారి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి









**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి క్లస్టర్ లోని యాదగార్పల్లి కాలవపల్లి కాలవపల్లి తండా గ్రామపంచాయతీలు సందర్శించి ప్రత్యేక అధికారిగా మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి శనివారం సందర్శించి గ్రామాలలో పరిశుద్యం సక్రమంగా నిర్వహించాలని కోరారు. యాదగార్పల్లిలో మల్టీ పర్పజ్ వర్కర్స్ కు జీతాలు అందించిన అనంతరం మాట్లాడుతూ పారిశుద్ధ్యం మీద శ్రద్ధ వహించాలి....గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అదేశించారు. మురికి కాలువలు శుభ్రంగా ఉంచాలని ఆరోగ్యకర వాతావరణం ఉండేలా తగు ఆదేశించారు. కాల్వపల్లి గ్రామపంచాయతీలో అంగన్వాడీ కేంద్రాలను సందర్శించీ పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని కోరారు. అలాగే వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు పోలియో వాక్సిన్ రోట వాక్సిన్ చిన్నపిల్లలకు ఇచ్చేస్తున్న తీరును పరిశీలించారు. ఎంపిడిఓ జ్యోతిలక్ష్మిని పంచాయతీ సిబ్బంది సన్మానించారు. గ్రామపంచాయతి కార్యదర్శులు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గోన్నారు.

# చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి...

## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి...

## వెంకీర్యాలలో జిల్లా స్థాయి క్రికెట్ ముగింపు పోటీల్లో

## పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం జనగామ మండలం వెంకీర్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ ముగింపు పోటీల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ, పట్టణ, క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు పోటీలు నిర్వహిస్తుం డడం ఎంతో అభినందనీయమన్నారు. సామాజిక వర్గాల వారిని ఒకే తాటిపైకి తీసుకువచ్చేందుకు గాను ఇటువంటి క్రీడలు దోహదం చేస్తాయన్నారు..మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. దోహదపడతాయన్నారు.నెల రోజుల నుంచి ప్రోగ్రాం ఏర్పాటు చేసిన టీమ్ కీ అభినందనలు తెలిపారు. వెంకీర్యాల గ్రామంలో మొదలయింది..జనగామలోని అన్ని గ్రామాల్లో కొనసాగాలన్నారు.

# డివిజన్ అభివృద్ధే మా ప్రధాన ధ్యేయంగా పని చేస్తాం - రాగం నాగేందర్ యాదవ్ ...

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. సీసీ రోడ్డు పనులకు ఇరువైపులా ఉన్న ర్యాంపులను, అరువులను తొలగించి స్థానిక కాలనీవాసుల సౌలభ్యం కొరకు రోడ్డు వెడల్పుగా ఉండుటకై ర్యాంపులను, అరువులను తొలగించాలని సూచించారు. రోడ్డు పనులను నాణ్యతతో నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లు ఆదేశించారు. కాంట్రాక్టర్లు నిర్మాణ పనులను జాప్యం చేయకుండా చూడాలని తెలిపారు. స్థానికులు అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని, అప్పుడే పనులు నాణ్యతగా జరుగుతాయని అన్నారు. రోడ్డు నిర్మాణాన్ని కాంట్రాక్టర్లు నాసిరకంగా చేపడితే ఫిర్యాదు చేయాలని ఆయన స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, సీనియర్ నాయకులు కేఎన్ రాములు, దాకయ్య గౌడ్, లీలానంద్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, శ్రీకాంత్ దేవులపల్లి, మహేందర్ సింగ్, నర్సింహా, దస్తగిర్, షైక్ రజాక్, నర్సింహా, సురేష్, గఫుర్, రియాజ్, ఉపేందర్, ముసలయ్య, రేణు, సాయి, సర్వేష్, మహిళా నాయకురాళు దివ్య, నిరూప తదితరులు పాల్గొన్నారు.

